Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 207 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

గురువారం, 26 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# పర్యాటకులు పెరిగేలా ప్రణాళికలు

**- బారువ నుంచి నెల్లూరు వరకూ బీచ్‌ల అభివృద్ధి - పర్యాటకుల కోసం హోటళ్లు, హోంస్టేలు పెంచేలా కార్యాచరణ - కారావాన్ పార్కులు... టెంట్ సిటీల ఏర్పాటుకు చర్యలు - పర్యాటక ప్రోత్సాహకానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ - పర్యాటక శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటులోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి,



ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10-15 ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663 కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటక శాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హావ్ లాక్ బ్రిడ్జిపైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

**పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ**

రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకు వెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బోట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహించాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువులాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమీని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్‌కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని.. ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇంటిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు. సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

# కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షాతో వేమిరెడ్డి దంపతుల భేటీ

**- పెన్నా కరకట్టల పటిష్టత, పల్లిపాడు గాంధీ ఆశ్రమ రక్షణే లక్ష్యంగా హోం మంత్రి అమిత్ షాను కలిసిన వేమిరెడ్డి దంపతులు - వేమిరెడ్డి దంపతులకు కేంద్ర మంత్రి ఆప్యాయ పలకరింపు - ఎన్నోయేళ్లుగా శాశ్వత పరిష్కారానికి నోచుకోని కరకట్టల పరిస్థితిపై వినతులు - గాంధీ ఆశ్రమం నుండి పల్లిపాడు గ్రామం వరకు పెన్నా నది కుడి వైపున 167 కోట్లతో ప్రొటెక్షన్ వాల్ నిర్మాణం - విడవలూరు మండలం ముదివర్తి నుండి ఊటుకూరు వరకు 95 కోట్లతో పెన్నా ఎడమ వైపు కరకట్ట ఆధునీకరణ - ఇందుకూరుపేట మండల పరిధిలోని పెన్నానది కుడి వైపు పొర్లు కట్టల బలోపేతానికి 69 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు - ఎన్‌డిఆర్ఎఫ్ ద్వారా పెన్నా నది కరకట్టల పటిష్టతకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సానుకూల స్పందన**



**న్యూఢిల్లీ :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గార్లు ఢిల్లీలోని హోం మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి.. వేమిరెడ్డి దంపతులను ఆప్యాయంగా పలకరించారు. పెన్నా నది కరకట్టల బలోపేతం మరియు చారిత్రక పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ పరిరక్షణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక అందచేశారు. 2021 నవంబర్ నెలలో సోమశిల జలాశయం నుండి వరద నీరు పెన్నా నదిలోనికి విడుదల చేయడంతో కోవూరు నియోజకవర్గంలోని పెన్నా పొర్లు కట్టలు తెగిపోయి, బుచ్చిరెడ్డిపాలెం, కోవూరు, ఇందుకూరు పేట, విడవలూరు మండలాలు పూర్తిగా జలమయమయమై జనజీవనం స్తంభించిపోయిన సంఘటనలను వేమిరెడ్డి దంపతులు హోం మంత్రి అమిత్ షాకు వివరించారు. వరద బీభత్సంలో పడుగుపాడు వద్ద జాతీయ రహదారి కోతకు గురై రాకపోకలు స్తంభించి జనజీవనం స్తంభించి పోయిన సంఘటనలను హోం మంత్రి అమిత్ షా దృష్టికి తెచ్చారు. ఇందుకూరు పేట మండలంలోని దక్షిణ భారత సబర్మతిగా పేరు గాంచిన చారిత్రక పల్లిపాడు పినాకిని సత్యాగ్రహ ఆశ్రమం సుమారు ఏడున్నర ఎకరాల మేర పెన్నానది కోతకు గురి కావడంతో గాంధీ ఆశ్రమం ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వేమిరెడ్డి దంపతులు ఇచ్చిన సమాచారం పట్ల హోం మంత్రి అమిత్ షా తీవ్రంగా స్పందించారు. ముదివర్తిపాలెం రాజు కాలనీ, విడవలూరు మండలం ముదివర్తి, ఊటుకూరు తదితర గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించడంతో ప్రజలు నిత్యావసరాల కోసం తీవ్ర అవస్థలు, వేలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగి పంట పొలాల్లో ఇసుక మేటలు వేయడం, కోట్లాది రూపాయల విలువైన ఆక్వా చెరువులు వరద పాలై ఆక్వా రైతులు, మత్స్యకారులు వీధిన పడ్డ సంఘటనలను వేమిరెడ్డి దంపతులు హోం మంత్రికి తెలిపారు. అలాగే విద్యుత్ సౌకర్యాలు లేక బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. ఈ విపత్తుతో ఇళ్లు కూలిపోయి పశువులు వరదల్లో కొట్టుకుపోయిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా పెన్నా నది కరకట్టలను పటిష్టం చేయాలని వేమిరెడ్డి దంపతులు హోం మంత్రి అమిత్ షాని కోరారు. ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు గాంధీ ఆశ్రమం నుండి పల్లిపాడు గ్రామం వరకు పెన్నా నదికుడి వైపున 167 కోట్లతో భారీ రక్షణ గోడ నిర్మాణం, విడవలూరు మండలం ముదివర్తి నుండి ఊటుకూరు వరకు 95 కోట్లతో ఎడమ కరకట్ట ఆధునీకరణ, మరియు ఇందుకూరుపేట మండలంలో పొర్లు కట్టల బలోపేతం కోసం 69 కోట్లతో కూడిన ప్రతిపాదనలను వారు హోం మంత్రి అమిత్ షా గారికి సమర్పించారు.

ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణే ధ్యేయంగా వేమిరెడ్డి దంపతులు చేసిన విన్నపాల పట్ల హోం మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారు. కేంద్ర హోం శాఖ పరిధిలోని నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ద్వారా పెన్నా కరకట్టల పటిష్టత మరియు చారిత్రక పినాకిని సత్యాగ్రహ ఆశ్రమ పరిరక్షణకు ప్రయత్నిస్తానని కేంద్ర హోం మంత్రి అమిత్ షా వేమిరెడ్డి దంపతులకు చెప్పారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా కరకట్టలతో ఇబ్బందులు పడుతున్న తమ సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన వేమిరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో పర్యాటక శాఖ ఎంఓయూ

**- ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కుదిరిన చారిత్రాత్మక ఒప్పందం**



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ కీలకమైన ఎంఓయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు- ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌లు సీఎం సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఓయూ తోడ్పడనుంది. ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఏపీ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియచేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం నాకు లేదు: వైఎస్ షర్మిల



**కడప, (రాజధాని వార్తలు):** వైసీపీ జోలికి వెళ్లాల్సిన అవసరం తనకు లేదని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి వెల్లడించారు. కానీ తనపై విమర్శలు చేస్తే తాను కూడా స్పందించాల్సి వస్తుందని తెలిపారు. తన లక్ష్యం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాదని, అయితే వైసీపీ నేతల వ్యాఖ్యల వల్ల తరచూ వివరణ ఇవ్వాల్సి వస్తోందని అన్నారు. తాను ఎవరినీ కుక్కలతో పోల్చలేదని షర్మిల స్పష్టం చేశారు. విజయమ్మ లేఖ వచ్చిన తరువాత కూడా తమపై విమర్శలు కొనసాగుతుండటంతోనే మొరగడం కుక్కల నైజం అన్నానని వివరించారు. ఈ క్రమంలోనే ఎన్నికల ముందు ప్రచారం కోసం మాత్రమే పులివెందులలో అరటి ప్రాసెసింగ్ యూనిట్‌ను జగన్ ప్రారంభించారని విమర్శలు చేశారు. అరటి రైతుల సమస్యలపై కూడా షర్మిల స్పందించారు. కోల్డ్ స్టోరేజీ సౌకర్యాల విషయంలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని వైఎస్ షర్మిల కోరారు.

## ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వివాహానికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**గుంటూరు, (రాజధాని వార్తలు):** టీడీపీ సీనియర్ నాయకులు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త జంటను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు.

# చేనేత రంగం అభివృద్ధికి కేంద్రం చర్యలు

**- గడిచిన ఐదేళ్లలో కాకినాడ జిల్లాకు 91.87 లక్షలు మంజూరు**

**- ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం**



**కాకినాడ, (రాజధాని వార్తలు):** చేనేతరంగాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడంతో పాటు, చేనేత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని కేంద్ర టెక్స్ టైల్స్ శాఖామంత్రి గిరిరాజ్ సింగ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో చేనేత రంగం అభివృద్ధికి కేంద్రం తీసుకున్న చర్యలు, హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు కేటాయించిన నిధుల వివరాలపై మంగళవారం కాకినాడ పార్లమెంటు సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్రమంత్రి లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. చేనేత రంగం అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం 'కేంద్రం నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎన్ హెచ్ డి పి)' పథకం అమలు చేస్తుందన్నారు, ఈ పథకం ద్వారా అర్హులైన హ్యాండ్లూమ్ ఏజెన్సీలు, చేనేత కార్మికులకు ఆధునిక లూమ్స్, ఉపకరణాల కొనుగోలు, వర్క్ షెడ్ల నిర్మాణం, సాంకేతిక సహాయం, సౌర దీపాలు అందించడంతో పాటు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో చేనేత ఉత్పత్తులు మార్కెటింగ్ సౌకర్యం, ముద్ర రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో 44 హ్యాండ్లూమ్ క్లస్టర్స్ కు 19. 47 కోట్లు మంజూరు చేయగా, 10,047 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారని తెలిపారు. ఇందులో ఏపీలో కాకినాడ జిల్లాలో గొల్లప్రోలులో హ్యాండ్లూమ్ క్లస్టర్స్‌కు 30.04 లక్షల మంజూరు చేయగా, 595 మంది చేనేత కార్మికులు, పెద్దాపురంలో హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు 18.47 లక్షలు మంజూరు చేయగా 92 మంది చేనేత కార్మికులు, ప్రత్తిపాడులో హ్యాండ్లూమ్ క్లస్టర్స్ కు 43.36 లక్షల మంజూరు చేయగా 378 మంది చేనేత కార్మికులు లబ్ధి పొందారని కేంద్ర మంత్రి తెలిపారు. ఐదేళ్ల కాల పరిమితి గల నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ ప్రోగ్రాం పథకం ఈ ఏడాది మార్చితో ముగుస్తున్నందున ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు చివర విడత నిధులు మంజూరుకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నట్లు కేంద్ర మంత్రి బదులిచ్చారని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో రాష్ట్రాభివృద్ధి జరుగుతుంది

**- స్వర్ణ వానపల్లి సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల అమలు**

**- రూ.10కోట్లతో వానపల్లిలో 72 అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**





**కొత్తపేట, (రాజధాని వార్తలు):** చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం కొత్తపేట మండలం వానపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. రూ.10 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించడంతోపాటు ఆర్డీఎస్ స్కీం ద్వారా వానపల్లి గ్రామానికి 24 గంటలు నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించే రూ.3కోట్ల 50 లక్షల రూపాయలతో పనులను ప్రారంభించామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ పల్లి భీమారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో కొత్తపేట మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లి మంగాదేవి తదితరులతో కల్సి ఆయన పాల్గొని ప్రసంగించారు. అభివృద్ధికి అంతం లేదని, ఎంత అభివృద్ధి సాధించినా ఇంకా చేయాల్సిన కార్యక్రమాలు ఎన్నో ఉన్నాయని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని ఎమ్మెల్యే బండారు అన్నారు. వానపల్లిలో రూ.8.32 కోట్లతో 45 పనులు, 27 పనులు రూ.1.73 కోట్లతో పనులకు ప్రారంభోత్సవం చేయడం ఆనందంగా ఉందన్నారు. వానపల్లి పంచాయతీకి ఒకనాడు కారు కూడా రాలేని విధంగా రహదారులు అధ్వాన్నంగా ఉన్న పరిస్థితి నుంచి స్వర్ణ వానపల్లిగా తీర్చిదిద్దామన్నారు. నాడు స్వర్ణ వానపల్లి సభ కోసం వానపల్లికి ముఖ్యమంత్రి వస్తారని ప్రోగ్రాం పిక్స్ అయిందని, అయితే వాతావరణం అనుకూలంగా ఉండటంతో ప్రోగ్రాం జరుగుతుందో లేదో అనుకున్నామని, అయితే ముఖ్యమంత్రి నేను వానపల్లి వస్తాను, ప్రజలు కల్సుకుంటానని ధృడ దీక్షతో వచ్చారని, ఇక్కడ జరిగిన సభలో పాల్గొన్నారని నాటి సంగతులు ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. వానపల్లి అభివృద్ధికి వరాలు ఇచ్చి గ్రామాభివృద్ధికి కృషిచేయాలని ఆదేశించారన్నారు. ఆయన ఆదేశాల మేరకు అనేక పనులు చేపట్టామన్నారు. ఇప్పుడు ప్రారంభోత్సవం చేసుకుంటున్నామన్నారు. వానపల్లిలో ముఖ్యమంత్రి చెప్పిన పనులు ఇంకా ఉన్నాయని, వాటిని త్వరలో పూర్తి చేస్తామని బండారు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉండేదని, కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టి అభివృద్ధి చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యాయన్నారు. విద్యాశాఖామంత్రి నారాలోకేష్ ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా అభివృద్ధి చేస్తున్నారని బండారు కొనియాడారు. స్త్రీశక్తి పథకంతో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామన్నారు. టెంపుల్ టూరిజం అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రాజధాని అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతుందనీ ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతున్న వ్యక్తికి గల్ఫ్ శెట్టిబలిజ యువ శక్తి సేవా సంస్థ 55 వేల రూ. ఆర్థిక సాయం



**కొత్తపేట, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిల్లకుర్రు గ్రామ శివారు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దూనబోయిన వెంకటేశ్వరరావు రెండు కిడ్నీలు పాడవటంతో వైజాగ్ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు. వైద్యులు కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ చెయ్యాలని సూచించారు.కిడ్నీ మార్పడికి అధిక ఖర్చు కావడంతో వారి కుటుంబ సభ్యులు దాతలు సహకారం కోరారు.ఈ విషయం తెలుసుకున్న గల్ఫ్ శెట్టి బలిజ యువశక్తి సేవా సంస్థ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, ఆయన వైద్య చికిత్స కోసం రూ.55 వేల రూ ఆర్థిక సాయన్ని కొత్తపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పరిశీలకులు పాటి శివకుమార్ కొత్తపేట నియోజకవర్గం టీడీపీ యువనాయకులు బొక్కా ప్రసాద్ చేతులు మీదుగా అందజేశారు. గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ చేస్తున్న ప్రతి సేవాకర్యాక్రమానికి పెద్దమొత్తంలో సహాయం అందజేస్తున్న జిఎంకె చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ గుత్తుల మీరాకుమార్‌కు అధ్యక్షులు కట్టా భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. కుల మత, ప్రాంతాలకు అతీతంగా ఉభయారాష్ట్రాల్లో ఆపదలో వున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టి బలిజ యువశక్తి సేవా సంస్థ చేసిన ఈ సహాయం దూనబోయిన వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆశాకిరణంగా మారిందని స్థానికులు గల్ఫ్ శెట్టిబలిజ యువ శక్తి సేవా సంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్, సభ్యులు డా.కుడిపూడి రాంబాబు, కోట నాగరాజు, బైరిశెట్టి వెంకటరమణ, దొమ్మేటి రాము, కవురు నరసింహాస్వామి, కూడుపూడి ఏకంబారేశ్వరరావు, పిల్లి రమేష్ ,పిల్లి సూరిబాబు, ముషిని వెంకట రమణ, కముజు గోపి, ఇళ్ల రామ సుబ్రమణ్యం, ఇళ్ల వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి




**ఆలమూరు, (రాజధాని వార్తలు):** మండల కేంద్రమైన ఆలమూరులో మంగళవారం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ముందుగా మండల క్రైస్తవ సంఘాల నాయకులు అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫెలోషిప్ నాయకులు శ్యామ్, యేసురత్నం, పిన్ని, లారెన్స్, ఎలీషా రాజ్, జిల్లా నాయకులు సుధాకర్, రత్నం, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

# టిబి రహిత సమాజం మనందరి గర్వకారణం



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి నందు మంగళవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం కార్యక్రమం ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా.ఆమ మహేశ్వరి అధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. దీనిలో భాగంగా క్షయ వ్యాధిపై ప్రజలలో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఆసుపత్రి సిబ్బందితో కలసి పలు కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా సూపరింటెండెంట్ ఉమ మహేశ్వరి వైద్య బృందం జెండా ఊపి అవగాహన ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ అనంతరం జరిగిన సదస్సులో డా.రాజ్ కుమార్ మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే పరీక్షలు చేయించుకోవాలని జయన సూచించారు. ప్రభుత్వాసుపత్రులలో క్షయ వ్యాధికి అధునాతన పరీక్షలు మరియు మందులు పూర్తిగా ఉచితంగా లభిస్తున్నాయని, చికిత్స పొందుతున్న రోగులకు సాష్టికాహారం కోసం ప్రభుత్వం ప్రతి నెల 1000/- వారి బ్యాంక్ ఖాతాలో ఇమ చేస్తుందని, సరైన క్రమంలో మందులు వాడితే వ్యాధి నయమవుతుందని, రోగుల పట్ల వివక్షత చూపకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. శ్రీవిద్య, టివి సూపర్వైజర్లు ఎన్.వి.రమణ, వై.ఆర్.ఎల్.రావు, ఎన్.టి.ఇ.పి. ఎల్.టి. టి. గంగాభవాని, శివగణేష్, భవ్య, ఐసిటిసి జిల్లా సూపర్వైజర్లు బుచ్చిబాబు, కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.

# టీనేజ్ గర్భధారణ, బాల్య వివాహాలపై ఓరియంటేషన్ కార్యక్రమం - పాల్గొన్న ఐసిడిఎస్ పిడి లక్ష్మీ



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** టీనేజ్ గర్భధారణ మరియు బాల్య వివాహాలపై డివిజన్ స్థాయి ఓరియంటేషన్ కార్యక్రమం మంగళవారం పెద్దాపురం పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవనం నందు పెద్దాపురం సిడిపిఓ జి.ఉష ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐసిడిఎస్ పి.డి. లక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఇటీవల సమాజంలో టీనేజ్ ప్రెగ్నెన్సి సంఖ్య పెరుగుతుందని, చిన్నవయసులో గర్భాధారణ వల్ల అమ్మాయిల ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్పై తీవ్ర ప్రభావం పడుతుందని, టీనేజ్ ప్రెగ్నెన్సి కారణాలు ముఖ్యంగా సరైన లైంగిక విద్య లేకపోవడం, కుటుంబ మరియు సహజ అవగాహన లోపం, సమయానికి సరైన మార్గదర్శకత్వం అందకపోవడం దీనివలన బాలికలు శారీరకంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే తల్లి మరియు శిశువుకు ఆరోగ్యపరమైన ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని, సరైన పోషణ, వైద్య సేవలు అందకపోవడం వలన సమస్యలు మరింత తీవ్రం అవుతాయని తెలిపారు. బాల్య వివాహాలు నిరోధించడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలు మరియు పథకాలను సమర్థంగా ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సిహెచ్. వెంకట్రావు, అడిషనల్ డిఎం & హెచ్ఓ డా.ప్రశాంతి, ఎస్సై వి.మౌనికలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెడ్లైన్ కోఆర్డినేటర్ బి. శ్రీనివాస్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సిబ్బంది, గ్రామ, వార్డు మహిళా సంరక్షణ కార్యదర్శులు, హెల్త్ సూపర్ వైజర్లు, డిఎంఎ సిబ్బంది, వన్స్టాప్ సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ అథారిటీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో 24 తేదీన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు అబ్బులు ఎంపిక





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురం జి ఎం సి బాలయోగి స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ మరియు స్పోర్ట్స్ 45 సంవత్సరాల పై వయసు గల విభాగంలో ఆలమూరు మండలం కలవచర్ల గ్రామానికి చెందిన తాతపూడి అబ్బులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారు. షాట్ పుట్‌లో ప్రథమ స్థానం, ఐజంలో ప్రథమ ప్రథమ స్థానం, సాధించి ఈనెల 30, 31 తేదీలలో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు జిల్లా క్రీడా అధికారి వి ఆర్ రుద్ర, పి ఈ టి భీమేశ్వరరావు, తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ పి శ్రీరామ చంద్రమూర్తి జే ఎన్ ఎస్ గోపాలకృష్ణ పిఈ టి సత్యం, తదితరులు అబ్బులను అభినందించారు,



# ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**గుంటూరు, (రాజధాని వార్తలు):** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గుంటూరు జిల్లా పొన్నూరు శాసనసభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

# మిమ్స్ అకడమిక్ డైరెక్టర్ ప్రొ. వేణుగోపాలరావుకు ప్రతిష్టాత్మక అవార్డు



**నెల్లిమర్ల, (రాజధాని వార్తలు):** నెల్లిమర్లలోని మిమ్స్ వైద్య కళాశాల అకడమిక్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ వేణుగోపాలరావు తన్నీరుకు ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు లభించింది. అనస్థీషియా వైద్య శాస్త్ర బోధన విభాగంలో వేణుగోపాలరావు అందిస్తున్న విశేష సేవలను తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ కేంద్రంగా పనిచేస్తున్న నేషనల్ ఫౌండేషన్ ఫర్ ఎంటర్ పెన్యూర్షిప్ డెవలప్మెంట్ (ఎన్.ఎఫ్.ఇ.డి) సంస్థ ప్రతినిధులు గుర్తించి ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావుకు అవార్డును ప్రకటించారు. కోయంబత్తూర్‌లో ఇటీవల జరిగిన గ్లోబల్ కాంక్లేవ్ ఆన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ సదస్సులో 39వ సమగ్ర జాతీయ అవార్డు 2026 ను సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. గణేషన్ చేతుల మీదుగా ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందుకున్నారు. కార్యక్రమంలో భాగంగా అవార్డును, ప్రశంస పత్రాన్ని జ్ఞాపికను వేణుగోపాలరావుకు సంస్థ ప్రతినిధులు అందజేశారు. ఆయనను ఘనంగా సత్కరించారు. అనస్తీసియా వైద్యశాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ వేణుగోపాలరావు అందిస్తున్న బోధనా సేవలు, పరిపాలన తీరును గుర్తించి ఈ అవార్డును అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు ప్రకటించారు. ఇవేకాకుండా 2009 లో ప్రొఫెసర్ వేణుగోపాలరావు పంజాబ్‌లోని లుథియానా సిఎంసి మెడికల్ కళాశాల యాజమాన్యం నుంచి మెడికల్ ఎడ్యుకేషన్, లీడర్షిప్ ప్రోగ్రాంలో భాగంగా ఫెయిమర్ ఫెలో అవార్డును కూడా అందుకున్నారు. అలాగే 2012లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్తీషియాలజిస్ట్ సంఘానికి అధ్యక్షుడిగా కూడా వ్యవహరించారు. మిమ్స్ వైద్య కళాశాలకు కొద్ది సంవత్సరాలుగా డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్న ప్రొఫెసర్ వేణుగోపాలరావుకు జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల మిమ్స్ వైద్య కళాశాల చైర్మన్ అల్లూరి సత్యనారాయణ రాజు, మేనేజింగ్ ట్రష్టి డాక్టర్ ప్రవీణ్ వర్మ, లైఫ్ ట్రస్టీ రామకృష్ణ రాజు, డీన్ డాక్టర్ లక్ష్మీ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నాయక్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ రఘురాం, తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను అభినందించారు.

# ఎటపాక సచివాలయంలో సిబ్బందిని తక్షణమే నియమించండి - కలెక్టర్ గ్రీవెన్స్‌లో దరఖాస్తు



**ఎటపాక, (రాజధాని వార్తలు):** ఎటపాక సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, ల్యాండ్ సర్వేర్, ఏఎన్ఎం, జూనియర్ లైన్మెన్‌ను తక్షణమే నియమించాలని కోరుతూ ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్ ద్వారానే ఎక్కువ శాతం పనులు జరుగుతాయని, అదేవిధంగా ప్రజా ఆరోగ్యం కోసం ఏఎన్ఎం తప్పనిసరి అని, ప్రస్తుతం భూ సమస్యలు ఎక్కువ ఉండటంతో ల్యాండ్ సర్వేర్, ప్రజలకి నిత్యం అందుబాటులో ఉండాల్సినటువంటి జూనియర్ లైన్మెన్ మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఈ ముఖ్యమైన పోస్టులు సచివాలలో ఖాళీగా ఉన్నాయని పనులు సకాలంలో జరిగాక ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే సిబ్బందిని నియమించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరినట్లు ప్రకటన ద్వారా తెలియజేశారు.

# అనాథలకు అండగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్

## - కారుణ్య ఆశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ - అనాథ పిల్లలను ఆదుకోవడంలో దాతలు ముందుండాలి : ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి

**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలం పట్టణంలోని శ్రీరాం నగర్ కాలనీలోని 'కారుణ్య అనాథ ఆశ్రమం'లోని పిల్లలకు మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మంగళవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో సుమారు రూ.5 వేల రూపాయలు విలువైన నిత్యావసర వస్తువులను ఆశ్రమ పిల్లలకు ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి చేతుల మీదుగా వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ కొప్పుల మురళి మాట్లాడుతూ.. తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి, వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ బాధ్యతగా పెంచుతున్న ఆశ్రమ నిర్వాహకులు సునీల్ కృషి ఎంతో అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా ఆశ్రమానికి, గురువులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. సమాజంలోని దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి, అనాథ పిల్లల అవసరాల కోసం తమ వంతు ఆర్థిక సాయం అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడాలని మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బందా సాయి కుమార్, ఆపక



హరికృష్ణ, ఎడ్విన్ కిషోర్, జిలకర నాగరాజు మరియు విద్యార్థుల సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలతో మమేకం కావాలి

## - రాజాంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి







**రాజాం, (విజయనగరం), (రాజధాని వార్తలు):** ప్రజలకు మరింత మెరుగైన సేవలను అందించాలని, సచివాలయ సిబ్బంది తరచూ ప్రజలతో మమేకం కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి దిశానిర్ధేశం చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ రాజాంలో పర్యటించారు. మున్సిపాల్టీలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా ఆయన లచ్చయ్యపేట-1, సారధి మిత్తిరెడ్డి వీధి సచివాలయాలను తనఖీ చేశారు. సిబ్బంది హాజరును, రికార్డులను తనిఖీ చేశారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేయడంలో, ప్రభుత్వ సేవలను అందించడంలో వెనుకబడ్డ ఇక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పనితీరు మెరుగుపర్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, పారిశుధ్య నిర్వహణ, వీధిలైట్లు, త్రాగునీటి సరఫరా, వాట్సాప్ గవర్నెన్ సేవలపై ఆరా తీశారు. సేవలను మరింత మెరుగు పరచాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రజల సంతృప్తి స్థాయిని మెరుగుపర్చాలని, దీనికోసం ప్రజలతో మమేకమై, వారి అభిప్రాయాలను తెలుసుకోవాలని సూచించారు.

**అంగన్వాడీ కేంద్రం తనిఖీ:**

రాజాం పట్టణంలోని సారధి అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ రాంసుందర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను, స్టాకును తెలుసుకున్నారు. పిల్లలకు ఇస్తున్న పోషకాహారం, వారి ఆరోగ్య పరిస్థితులు గురించి ఆరా తీశారు. చిన్నారులతో మాట్లాడి వారి అవగాహనా స్థాయిని పరిశీలించారు. సకాలంలో సక్రమంగా పోషకాహారాన్ని అందించాలని అంగన్వాడీ వర్కర్‌ను ఆదేశించారు. చక్కని సేవలను అందించడం ద్వారా ప్రజల సంతృప్త స్థాయిని మెరుగుపర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తాహసీల్దార్ ఎం.రాజశేఖర్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సన్నిధిలో పర్యావరణ హితం... విజయవాడ 'కె.పి. అప్పరెల్' సంస్థ భారీ వితరణ



**భద్రాచలం, (రాజధాని వార్తలు):** భద్రాచలంలో రాబోయే శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాల సందర్భంగా భద్రాచల పుణ్యక్షేత్రంలో ప్లాస్టిక్ రహిత వాతావరణాన్ని ప్రోత్సహించేందుకు విజయవాడకు చెందిన ప్రముఖ వస్త్ర ఉత్పత్తుల సంస్థ కె.పి. అప్పరెల్ ముందుకు వచ్చింది. పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా, ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల వాడకాన్ని నివారించి, పర్యావరణ హితమైన వస్త్ర సంచులను వాడాలనే సదుద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సంస్థ అధినేత కాసరనేని కృష్ణ ప్రసాద్ భద్రాచలం దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి కె. దామోదర్ రావు కి కలిసి సుమారు 3500 వస్త్ర సంచులను అలాగే ఎండల దృష్ట్యా భక్తుల సౌకర్యార్థం టోపీలను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కళ్యాణ ఉభయదాతల కోసం స్వామి వారి కళ్యాణ తలంబ్రాలు, శేషవస్త్రాలు మరియు ప్రసాదాల వితరణ కోసం 17" × 15" సైజు గల 3000 కాటన్ సంచులు అతిథుల కోసం:12" × 10" సైజు గల జిప్ సౌకర్యం కలిగిన 500 ప్రత్యేక కాటన్ సంచులు అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా భక్తుల కోసం ఎండ తీవ్రత నుండి ఉపశమనం పొందేందుకు భద్రాద్రి రాముని లోగో ముద్రించిన వస్త్ర టోపీలు అందిస్తున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు భద్రాచలం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కె. దామోదర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా భక్తులకు ప్లాస్టిక్ రహిత సేవలు అందించేందుకు ఈ వస్త్ర సంచులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విజయవాడకు చెందిన ఒక సంస్థ ఇలా భద్రాద్రి రామయ్య సేవలో పర్యావరణ హితమైన అడుగు వేయడం నిజంగా గర్వకారణం అని అన్నారు. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో భక్తులందరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆగమ శాస్త్ర పండితులు, దేవస్థాన సిబ్బంది మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# మార్చి 29తో ధాన్యం కొనుగోలు కేంద్రాల మూసివేత

## - జాయింట్ కలెక్టర్ సి.యస్వంత్ కుమార్ రెడ్డి



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మన్యం జిల్లాలో ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగింపు దశకు చేరుకుందని జాయింట్ కలెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న అన్ని రైతు సేవా కేంద్రాలను ఈ నెల 29వ తేదీ సాయంత్రంతో మూసివేయనున్నట్లు జెసి ఒక ప్రకటనలో తెలిపారు.

**రికార్డు స్థాయిలో కొనుగోళ్లు**

ఈ ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 281 రైతు సేవా కేంద్రాల ద్వారా ప్రభుత్వం భారీ ఎత్తున ధాన్యం సేకరించింది. ఇప్పటివరకు మొత్తం 2.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, లక్ష్యానికి అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేసి. నేరుగా రైతుల ఖాతాల్లోకే నగదు ధాన్యం విక్రయించిన రైతులకు కనీస మద్దతు ధర కల్పించడంలో జిల్లా యంత్రాంగం పారదర్శకతను పాటించింది. మొత్తం చెల్లింపులు: రూ. 617 కోట్లు. లబ్ధి పొందిన రైతులు: 42,309 మందికి ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకే జమ చేయడం జరిగింది. రైతులకు తుది అవకాశం ఖరీఫ్ పంటకు సంబంధించిన ధాన్యం ఇంకా ఎవరైనా రైతుల వద్ద మిగిలి ఉన్నట్లయితే, వారు వెంటనే స్పందించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్చి 29 గడువు లోపల సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి, మద్దతు ధరను పొందవలని, గడువు ముగిసిన తర్వాత కొనుగోలు కేంద్రాలు పనిచేయవని స్పష్టం చేశారు.

# క్షయ వ్యాధి అవగాహనతోనే నివారణ సాధ్యం : చెన్నూరు పిహెచ్‌సి వైద్యులు

**గూడూరు, (రాజధాని వార్తలు):** చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహిం చారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని చెన్నూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు ఆరోగ్య సిబ్బంది ప్రజలకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డా.ఎం.జ్యోతి డా. షేక్ ఉమ్మే సల్మా మాట్లాడుతూ, క్షయ (టీబీ) అనేది 'మైకోబాక్టీరియం ట్యూబర్ క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుందని తెలిపారు. వ్యాధి లక్షణాలను నోడల్ ఆఫీసర్ నల్లబోయిన మస్తానయ్య వివరించారు. క్షయ వ్యాధి లక్షణాలను గుర్తించేందుకు రెండు వారాలకు మించి తగ్గని తీవ్రమైన దగ్గు. ఛాతీలో నొప్పి, దగ్గిన ప్పుడు రక్తం లేదా కఫం పడటం. అలసట, నీరసం మరియు ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం, జ్వరం చలిగా అనిపించడంలాంటి లక్షణాలు ఉన్నట్ల యితే చేయ వ్యాధిగా గుర్తించాలన్నారు.

ముఖ్య గమనిక: క్షయ కేవలం ఊపిరితిత్తులకే పరిమితం కాకుండా వెన్నెముక, మెదడు మరియు మూత్రపిండాలకు కూడా సోకే




ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో టీబీ నిర్ధారణకు కఫం పరీక్ష, రక్త పరీక్ష, ఛాతీ ఎక్స్‌రే, సీటీ స్కాన్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. పరీక్షలను ఉచితంగా చేస్తారన్నారు నెల్లూరు, తిరుపతి రుయా ఆసుపత్రుల్లోని పల్మనాలజీ విభాగాల్లో అత్యంత నైపుణ్యం కలిగిన వైద్యులు సేవలు అందిస్తున్నారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో గూడూరు టీబీ యూనిట్ అధికారి సురేంద్రరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ గడ్డం నాగేశ్వరరెడ్డి, సూపర్‌వైజర్లు ఎన్. అరుణ, ఐ.ఉమ, ఎం పి హెచ్ ఈ ఓ వరప్రసాద్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## భారత్ వ్యూహాత్మక స్వతంత్రత ఏమైనట్టు?!

పశ్చిమాసియాలో ప్రజ్వరిల్లుతోన్న యుద్ధం వల్ల, కరోనా సమయంలో తలెత్తిన సంక్షోభం లాంటిదే ఇప్పుడు దేశంలో నెలకొని ఉన్నదని, అందరూ కలిసి కట్టుగా ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంటు ఉభయ సభల్లో ప్రకటించారు. ప్రస్తుతానికి గ్యాస్, చమురు కొరత లేదంటూనే, పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని ఆయన అనడం గమనార్హం. భారత్‌కే కాదు ప్రపంచానికే ఇంధన సంక్షోభం తలెత్తిందని ఆయన ప్రకటించారు. నిజానికి వంట గ్యాస్ విషయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవడం ఇప్పటికే ప్రారంభమైందని ఆయనకు తెలియని విషయం కాదు. ఒక్కసారిగా దేశంలో ఇండక్షన్ స్టవ్‌లకు డిమాండ్ పెరగడంతో వాటి ధరలూ పెరిగాయి. ఆ స్టవ్‌లు కొనలేనివారు ఆకలితో పస్తులుండడమో, ఇతరులపై ఆధారపడడమో ఇప్పటికే ప్రారంభమైంది. 'మీ ఇంట్లో సీఎన్‌జీ ఉంది కదా.. నాలుగు రొట్టెలు చేసుకుని వెళతాను..' అని మా పనిమనిషి అడిగింది. బ్లాక్ మార్కెట్‌లో గ్యాస్ సిలిండర్ల అమ్మకం కూడా జరుగుతోంది. 5 కేజీల సిలిండర్లలో గ్యాస్ నింపి ఇచ్చే దుకాణాలు మూతపడ్డాయి. తమకు రావాల్సిన సిలిండర్ల కోసం డీలర్లతో వినియోగదారులు గొడవలు పడుతున్న దృష్టాంతాలు కూడా ఎన్నో. ఇక రోడ్డు ప్రక్కన దుకాణాల్లో టీ, ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగిపోయాయి. చాలా పెట్రోలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపిస్తున్నాయి. ప్రజలు పుకార్లను నమ్మి పెట్రోలు బంకుల ముందు బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితి భవిష్యత్‌లో ఎలా ఉంటుందో తెలియదు కనుకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజల ముందుకు వచ్చారు. కరోనా సమయంలో కొందరు ఆక్సిజన్‌ను బ్లాక్‌లో అమ్మిన అనుభవం ఉన్నందువల్ల.. బ్లాక్ మార్కెటింగ్‌ను సహించబోమని ఆయన హెచ్చరించారు. అయిదు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న సమయంలో ఈ సమస్యలను ప్రజలు విస్మరించబోరని కూడా మోదీకి తెలియనిది కాదు. భారతదేశం దాదాపు 60 శాతం ఎల్‌పీజీ దిగుమతి చేసుకుంటోంది. అందులో 90 శాతం హోర్ముజ్ జలసంధి ద్వారానే రావాలి. తాజా వార్తల ప్రకారం, ఇప్పటికి అతి కష్టమ్మీద నాలుగు నౌకల్ని రప్పించుకోగలిగాం. గల్ఫ్ నుంచి పెద్ద సంఖ్యలో భారతీయులను సురక్షితంగా స్వదేశానికి తీసుకు వచ్చినట్టు పార్లమెంట్‌లో మోదీ చెప్పారు. వారు చేసే చెల్లింపుల వల్ల ఇక్కడి కుటుంబాలకు చేకూరే ప్రయోజనాలు ఇప్పుడు ఆగిపోయాయి. 'ప్రస్తుతానికి మీకు సమస్యలు ఏర్పడతాయని మాకు తెలుసు. కానీ దీర్ఘకాలంలో ప్రపంచంలో ఏ సమస్యా లేకుండా ఉండేందుకే ఈ యుద్ధం జరుగుతోంద'ని ఇటీవల ఇజ్రాయెల్ రాయబారి రూవెన్ అజర్ ఢిల్లీలో చెప్పారు. ప్రపంచంలో అన్ని దేశాల తరఫున వకాల్తా పుచ్చుకుని యుద్ధం జరిపే అధికారం ఇజ్రాయెల్‌కు కానీ, ఆ దేశ గాడ్ ఫాదర్ అమెరికాకు కానీ ఎవరిచ్చారు? నిజానికి పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం కాగానే పశ్చిమాసియా పరిస్థితిపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక ప్రకటన చేయాలంటూ ప్రతిపక్షాలు గట్టిగా డిమాండ్ చేశాయి. పార్లమెంట్‌లో ఈ అంశంపై చర్చ జరగాలని పట్టుబట్టడంతో సభ పలుమార్లు వాయిదా పడింది. చర్చ జరపకుండా మోదీ పలాయనం చిత్తగించారని రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణ చేశారు. చివరకు ప్రధాని మోదీ పార్లమెంట్‌లో ప్రకటన చేసి పరిస్థితిని వివరించారు, కానీ పశ్చిమాసియా పరిస్థితిపై చర్చను ఇంతవరకు నిర్వహించలేదు. తాను ఇజ్రాయెల్, అమెరికా, ఇరాన్‌లతో మాట్లాడుతున్నానని, దౌత్యపరంగానే సమస్యను పరిష్కరించుకోవాలని స్పష్టం చేశానని మోదీ తన ప్రసంగంలో చెప్పారు. కానీ, గతంలో ట్రంప్ తాను భారత్ - పాకిస్థాన్ యుద్ధాన్ని ఆపానని చెప్పుకున్నట్లు ఇప్పుడు మోదీ చెప్పుకునే పరిస్థితిలో లేరు. అమెరికా, ఇజ్రాయెల్‌తో భారతదేశం మోదీ హయాంలో ఎంత గాఢానుబంధాన్ని పెనవేసుకున్నదంటే.. ఆ రెండు దేశాలను విమర్శించే పరిస్థితి లేకుండా పోయింది. ఇది రెంటికీ చెడ్డ రేవడిలా మారే ప్రమాదానికి దారితీస్తోంది. పార్లమెంట్ ఉభయ సభల్లో చేసిన సుదీర్ఘ ప్రసంగంలో అమెరికా, ఇజ్రాయెల్ వైఖరిని మోదీ ఏమాత్రం విమర్శించకపోవడమే ఇందుకు నిదర్శనం. విశాఖపట్టణం తీరస్థ జలాల్లో భారత్ నిర్వహించిన నౌకా విన్యాసాల్లో పాల్గొని తిరిగి వెళుతున్న ఇరాన్ నౌకను హిందూ మహాసముద్రంలో అమెరికా పేల్చివేసినా భారతదేశం ఖండించలేదు. అదే సమయంలో ఇరాన్‌తో ఉన్న చరిత్రాత్మక సంబంధాన్ని కూడా భారత్ తెంచుకోలేని పరిస్థితిలో ఉన్నది. ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియన్‌తో ఆయన ఇప్పటికి రెండుసార్లు మాట్లాడి, జరిగిన దాడులకు సానుభూతి వ్యక్తం చేశారు. ఇంధన సరఫరాకు అడ్డంకులు లేకుండా చూడాలని అభ్యర్థించారు. నిజానికి 2003లో ఇదే విధంగా రసాయన ఆయుధాలు ఉన్నాయన్న నెపంతో ఇరాక్‌పై అమెరికా దాడులు జరిపినప్పుడు, నాడు అధికారంలో ఉన్న అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం తీవ్రంగా ఖండించడమే కాక పార్లమెంట్‌లో తీర్మానాన్ని కూడా ప్రవేశపెట్టింది. అధికార, ప్రతిపక్షాలు కలిసి ఏకగ్రీవంగా ఆ తీర్మానాన్ని ఆమోదించి అమెరికా వైఖరిని ఖండించేలా వాజపేయి చొరవ తీసుకున్నారు. స్పీకర్ మనోహర్ జోషి స్వయంగా ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ.. అమెరికా సంకీర్ణ దళాలు ఇరాక్‌పై చేసిన దాడులను తీవ్రంగా విమర్శించారు. ఇది చాలా అసాధారణమైన తీర్మానం అని ప్రకటించిన కాంగ్రెస్ నేత జైపాల్‌రెడ్డి అమెరికా ఎంత ప్రమాదకరంగా వ్యవహరిస్తోందో వివరించారు. అమెరికా విషపూరిత కుట్రల పర్యవసానాల పట్ల భారత్ అప్రమత్తంగా ఉండాలని కోరారు. బీజేపీ నేత విజయ్‌కుమార్ మల్హోత్రా, తెలుగు దేశం పార్లమెంటరీ పార్టీ నేత ఎర్రన్నాయుడు, సమాజ్‌వాది పార్టీ నేత ములాయంసింగ్ యాదవ్, సీపీఐ (ఎం) నేత సోమనాథ ఛటర్జీతో పాటు అన్ని పార్టీల నేతలు అమెరికా దౌర్జన్యాన్ని ఖండించారు. ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ గొంతును ఎవరూ నొక్కలేరని, ఏ సవాల్‌నైనా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని నాటి విదేశాంగ మంత్రి యశ్వంత్‌సిన్హా ప్రకటించారు.

## శ్రీ లక్ష్మి గణేష్ దేవస్థానంలో హుండీల లెక్కింపు

**- సమకూరిన రూ. 1,42,073 ఆదాయం - దేవాలయం నూతన ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వి కాళీ ప్రసాద్, దేవస్థానం ఈవో సురేష్ బాబా హాజరు**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** దేవాదాయ, ధర్మాదాయ శాఖకు స్వాధీనమైన రైల్వే న్యూ కాలనీ శ్రీ లక్ష్మీ గణేష్ దేవస్థానంలో హుండీల లెక్కింపు మంగళవారం నిర్వహిం చారు. దేవాలయం నూతన కార్యవర్గం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ దువ్వి కాళీ ప్రసాద్, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి గణేష్ దేవస్థానం హుండీల లెక్కింపు నిర్వహించారు.

ఈ హుండీల లెక్కింపు కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారిగా విశాఖ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖకు చెందిన ఆఫీస్ సూపర్వైజర్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సురేష్ బాబా హాజరయ్యారు. ఆయన పర్య వేక్షణలో 2025 డిసెంబర్ 1 నుంచి 2026 మార్చి నెల 24 వరకు గల 113 రోజులకు సంబంధించి హుండీల లెక్కింపు నిర్వహించారు.

హుండీల లెక్కింపులో 1,42,073 ఆదాయం దేవాలయానికి సమకూరినట్లు ఆయన తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, కార్యవర్గం సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముస్లింలకు వాసుపల్లి రంజాన్ కానుక

**- ముస్లిం నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ కలయిక - స్వీట్ బాక్స్‌లు రూ. 15000 తోఫా అందజేసిన దక్షిణ మాజీ ఎమ్మెల్యే**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రంజాన్ పండుగ మహోత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ వైసిపి ముస్లిం నేతలు కార్యకర్తలతో ఆత్మీయ కలయక నిర్వహించారు. పండుగ అనంతరం కార్యాలయంలో వారితో కాసేపు ముచ్చటించారు. రూ.15,000తో పాటుగా స్వీట్ బాక్సులను రంజాన్ తోఫాగా అందజేశారు. కులమతాలకు అతీతంగా ఉన్న దక్షిణ నియోజకవర్గంలో ముస్లిం సోదరులతో ఉన్న తన బంధం బాల్యం నాటిదని గుర్తు చేశారు. ఇక్కడే పెరిగి చదువుకున్న నియోజకవర్గంలో ముస్లిం సోదరులు చూపిన ప్రేమ ఆప్యాయలతో ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచానని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి అందించిన సహాయ సహకారాలతో స్థానిక ముస్లింలకు సముచిత స్థానం కల్పించామన్నారు. అలాగే దర్గాలు, ముస్లిం సోదరుల సమస్యలు అభివృద్ధి కార్యక్రమాలకి తన వంతు కృషి చేశానని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంకై ఎదురు చూస్తున్న వారికి మంచి రోజులు రానున్నాయని ఈ సందర్భంగా వాసుపల్లి జోష్యం చెప్పారు. అల్లా చూపిన దాతృత్వం ధార్మిక, చింతన, పేదవారికి సాయం చేయడం అల్లా చూపిన మార్గమని అన్నారు. స్నేహం సామరస్యాలను పెంపొందించే అన్ని మతాల పండుగలు దక్షిణ నియోజకవర్గంలో కనిపిస్తాయన్నారు. సంపాదించిన దానిలో కొంత భాగం పేదలకు సాయం చేయమని పవిత్ర గ్రంథం ఖురాన్ చెబుతుందన్నారు. ఉపవాసం దీక్షలు విరమణ సందర్భంగా తోచిన రీతిలో పేదలకు సాయం చేయాలనీ ఖురాన్ లో బోధించారని గుర్తు చేశారు. ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు సంవత్సరంలో తన సంపాదనలో 2.5% జకాత్ ఇస్తారని, ఆదర్శంగా తాను కూడా ఈ సహాయం అందించినట్లు వెల్లడించారు పేదలను ఆదుకోవడంలోనే సంతృప్తి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. గత వైసీపీ సర్కార్ హయాంలో ఇమామ్‌లకు గౌరవ వేతనాలు అందాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం హయాంలోనే ముస్లింల అభివృద్ధికి జగన్ ఎంతగానో కృషి చేసారాని కొనియాడారు. 39వ వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, స్టేట్ మాజీ డైరెక్టర్ షబీర బేగం, 36 వార్డ్ అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబ్జి, (మహమ్మద్ యాసీన్), సమక్షంలో ముస్లిం వైసీపీ కార్యకర్తలకు ఈ తోఫాను అందజేయడం జరిగిందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## సింహాద్రినాధుడి ఆశీస్సులతోనే పురస్కారాలు

**- గంట్లకు ఘనంగా సత్కారం - 2016, 2018, 2026 - ఏపి ప్రభుత్వం నుంచి అవార్డులు - 2019లో తెలంగాణ నుంచి పురస్కారం - జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో 24 పురస్కారాలు - విశ్వదాత, విశ్వగురు అవార్డులు గంట్ల సొంతం**





**విశాఖ: సింహాచలం, (రాజధాని వార్తలు):** సింహాచలం శ్రీ వరాహాలక్ష్మీనృసింహస్వామి ఆశీస్సులతోనే తాను అనేక పురస్కారాలు పొందగలిగానని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డాక్ యార్డ్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం సింహాచలం అంబేద్కర్ కాలనీకి చెందిన కమిటీ సభ్యులు, అలాగే అడవివరంకు చెందిన పలువురు గ్రామస్తులు గంట్లశ్రీనుబాబును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ సింహాద్రినాధుడి కరుణాకటాక్షాలు, అడవివరం, సింహాచలం గ్రామస్తుల ఆశీస్సులతో తాను అంచలంచెలుగా జర్నలిస్టు రంగంలో ఎదిగానన్నారు. మూడు దశాబ్దాల పాత్రికేయ ప్రస్థానంలో నాలుగు రాష్ట్ర ప్రభుత్వ అవార్డులు తనకు లభించినట్లు చెప్పారు. ఈ మేరకు 2016, 2018, 2026లలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఉగాది పురస్కారాలు, ప్రశంసా పత్రాలు, నగదు, తెలుగుతల్లి జ్ఞాపికలు స్వీకరించడం జరిగిందన్నారు. అలాగే 2019లో తెలంగాణ ప్రభుత్వం నుంచి అక్కడ భాషా సాంస్కృతి శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం స్వీకరించానన్నారు. డిల్లీ తెలుగు అకాడమితో పాటు అనేక జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పురస్కారాలు 24 ఇప్పటి వరకు స్వీకరించడం జరిగిందన్నారు. అందులో విశ్వదాత పురస్కారం తనకు అత్యంత సంతోషం కలిగించిందన్నారు. ఆంధ్ర పత్రిక వ్యవస్థాపకులు అమృతాంజన్ సృష్టికర్త కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు పేరిట అవార్డు స్వీకరించడం గర్వకారణంగా భావిస్తున్నట్లు చెప్పారు.

అయితే తనను ఇంతలా ప్రోత్సహించిన జర్నలిస్టు మిత్రులకే తన అవార్డులు అంకితమిచ్చినట్లు చెప్పారు. అలాగే అవార్డులతో పాటు తనకు అందజేసిన నగదు సేవా కార్యక్ర మాలకే వినియోగించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే సహకారాన్ని అందించాలని తాను కోరుకున్నట్లు గంట్ల శ్రీనుబాబు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడవివరం అంబేద్కర్ కాలనీ అధ్యక్షులు ఎం.శివ, పూర్వపు అధ్యక్షులు రాచర్ల అప్పలరాజు, ఇతర ప్రతినిధులు నక్కిడాపు చంటి, బంగారుబాబు, సత్యారావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రేరణ ట్రస్ట్ సత్కారం**

సింహాచలం ప్రాంతానికి చెందిన ప్రేరణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత దొంతల సంతోష్, తిమడాని స్వామిలు గంట్ల శ్రీనుబాబును మంగళవారం ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో గంట్ల శ్రీనుబాబు మరిన్ని పురస్కారాలు స్వీకరించాలని వీరు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు వీరందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముత్యాలమ్మ అమ్మవారి హుండీ ఆదాయం రూ. 5.13 లక్షలు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట - కాకినాడ రోడ్డులోని శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ 35 రోజుల ఆదాయం రూ. 5,13,060 వచ్చాయి. ఈ మేరకు అమ్మవారి హుండీలను బుధవారం పెద్దాపురం గ్రూపు దేవాల యముల కార్యనిర్వహణాధికారి కె జగదీశ్వరరావు పర్యవేక్షణలో అర్చక ఆసాది, సిబ్బంది, భక్తులు సమక్షంలో తెరిచి ఆదాయ లెక్కింపు చేపట్టారు. గతనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు అనగా 35 రోజులకు రూ.5,13,060 లు నగదు, 400 మిల్లి గ్రాముల బంగారపు నత్తు, 6 గ్రాముల వెండి మంగళ సూత్రములు ఒక జత, 1 గ్రాము వెండి నాణెము రూపములో ఆదాయం వచ్చినట్టు ఆలయ సింగిల్ ట్రస్టీ బిక్కిన వెంకట రాయచౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేట్లపాలెం శ్రీ కోదండ రామ భజన సేవ సంఘం సభ్యులు, సిబ్బంది బిక్కిన నాని, టి.వీర్రాజు వి.అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కష్టాలు పట్టించుకోని విజనరీ బాబు : నాగమణి విమర్శలు



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో రాష్ట్ర ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ ఎక్కడిదో కనిపించడంలేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంగళవారం మీడియాతో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం గ్యాస్ సిలిండర్ కోసం పేద, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులను అనుభవిస్తున్నారని, పెట్రోల్ బంకుల్లో గంటల తరబడి క్యూల్లో నిలబడ్డాకే పెట్రోల్, డీజిల్ దొరికే పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో, క్యాబ్ డ్రైవర్లు పస్తులు ఉండే పరిస్థితి వచ్చిందని తెలిపారు. అంతేకాకుండా కొన్ని కూటమి నేతల ప్రోత్సాహంతో గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తుండటం విచారకరమని మండిపడ్డారు. ఒకవైపు ప్రభుత్వ భూములను పప్పుబెల్లంలా పంచిపెడుతూ, మరోవైపు గ్యాస్ సిలిండర్లను బ్లాక్ మార్కెట్‌కే వదులుతున్నరని ఆమె విమర్శించారు. ప్రతి ఇంటికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం" అని ఇచ్చిన హామీ ఇప్పుడు అమలు చేయాలని ప్రభుత్వం పేదల తరపున వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజలకు నిత్యావసర వస్తువులు దొరకని పరిస్థితుల్లో ఉన్నప్పటికీ, బాబు ప్రభుత్వంలో మాత్రం మద్యం 24 గంటలు లభించడం మాత్రమే సజావుగా నడుస్తోందని ఎద్దేవా చేశారు. ఈ కష్టకాలంలో ప్రజలు వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని గుర్తు చేసుకుంటున్నారని నాగమణి పేర్కొన్నారు. 2019-2022 మధ్య ప్రపంచం కరోనా వల్ల వణికిన సమయంలో, అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలను కష్టాల బెడద నుండి కాపాడిన ఘనత ఆయనదేనని తెలిపారు. కరోనా సమయంలో ఇలాంటి ప్రభుత్వం ఉంటే, ప్రజల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టే అయ్యేదని నాగమణి వ్యాఖ్యానించారు.

## అనురాధ నివాసంలో మాజీ మంత్రి, సినీ నటి ఆర్ కె రోజా



**అల్లవరం, (రాజధాని వార్తలు):** అమలాపురం మాజీ ఎంపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం (జోన్ 2) వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా అనురాధ ఆహ్వానం మేరకు మాజీ మంత్రి ఆర్ కె రోజా మంగళవారం మొగళ్లమూరులోని అనురాధ నివాసానికి విచ్చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం దేవగుప్తంలోని శ్రీ ఉమా పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఆల యంలో ఐదు రోజులుగా జరుగుతున్న నక్షత్ర నవగ్రహ శివ పంచాయతన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగంలో పాల్గొన్నందుకు వచ్చిన రోజా మాజీ ఎంపీ అనురాధనం నివాసానికి చేరుకున్నారు. తన నివాసానికి చేరుకున్న రోజాను అనురాధ సాదరంగా ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. దేవగుప్తంలో జరుగుతున్న యాగంలో పాల్గొనేందుకు రోజా, అనురాధలు అక్కడనుండి స్వామివారి ఆలయానికి వెళ్లిపోయారు.

# హార్డ్ వర్క్‌తో షాక్ ఇస్తున్న రజనీ డైరెక్టర్!



టాలెంటెడ్ హీరో శివకార్తికేయన్‌తో డాన్ మూవీని రూపొందించిన దర్శకుడు సిబి చక్రవర్తి. తొలి సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్‌ని సొంతం చేసుకోవడమే కాకుండా ఈ సినిమాతో బాక్సాఫీస్ వద్ద రూ.120 కోట్లు రాబట్టి అందరిని ఆశ్చర్యపరిచాడు. ఎస్.జె. సూర్య, సముద్రఖని కీలక పాత్రల్లో నటించగా ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటించింది. ఈ మూవీతో తమిళ ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షించిన సిబి ఎవరూ ఊహించని విధంగా సూపర్‌స్టార్ రజనీకాంత్‌ని డైరెక్ట్ చేసే ఛాన్స్‌ని సొంతం చేసుకుని అందరిని షాక్‌కు గురి చేశాడు. కమల్ హాసన్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై సూపర్ స్టార్ రజనీకాంత్‌తో ఓ సోలో మూవీని నిర్మించాలని ప్లాన్ చేయడం దానికి సుందర్ సిని డైరెక్టర్‌గా ప్రకటించడం తెలిసిందే. ఈ మూవీ ప్రారంభం కాకుండానే ఈ ప్రాజెక్ట్ నుంచి సుందర్ సి తప్పుకుని షాక్ ఇచ్చాడు. దీంతో కమల్ ఆ స్థానంలో మరో డైరెక్టర్ కోసం అన్వేషించి ఫైనల్‌గా శివకార్తికేయన్ డైరెక్టర్ సిబి చక్రవర్తిని ఫైనల్ చేసుకోవడం తెలిసిందే. ఒక సినిమా అనుభవం ఉన్న డైరెక్టర్‌ని రజనీ సినిమాకు తీసుకున్నారేంటీ అనే సందేహాలు సర్వత్రా వినిపించాయి. చాలా మంది చాలా డౌట్‌లు రైజ్ చేశారు కూడా. అయితే ఇవేవీ కమల్ పట్టించుకోకుండా సిబికి దర్శకత్వ బాధ్యతలు అప్పగించి దీనికి సంబంధించిన పనులు ఫాస్ట్‌గా మొదలు పెట్టమని చెప్పారట. ఇంకేముందీ మనోడు జెట్ స్పీడుతో ప్రీ ప్రొడక్షన్ వర్క్ మొదలు పెట్టేశాడు. అంతేనా రజనీతో సినిమా కావడంతో హార్డ్ వర్క్ చేస్తున్నాడట. గెటప్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుని ఫైనల్‌గా 83 గెటప్‌లని రెడీ చేయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. సినిమాలో రజనీ గెటప్‌కే ఇంత హార్డ్ వర్క్ చేస్తే సినిమా విషయంలో సిబి ఏ రేంజ్‌లో శ్రమిస్తాడో అనే చర్చ కోలీవుడ్‌లో జరుగుతోంది. సినిమా ప్రారంభానికి ముందే రజనీ లుక్ టెస్ట్ కోసం ఏకంగా ఒకటి కాదు రెండు కాదు 83 గెటప్‌లని రెడీ చేయించిన సిబి అందులో మూడింటిని ఫైనల్ చేసి కమల్‌కు పంపించాడట. వాటిలో ఒక గెటప్‌ని కమల్, రజనీ ఫైనల్ చేస్తారని తెలుస్తోంది. రజనీ ప్రస్తుతం జైలర్ 2 షూటింగ్‌లో బిజీ బిజీగా గడిపేస్తున్నారు. దీని షూటింగ్ పూర్తయిన తరువాత కమల్‌తో కలిసి చేయనున్న మల్టీస్టారర్‌కు డేట్స్ కేటాయిస్తారు. అదే సమయంలో సిబి చక్రవర్తి డైరెక్షన్‌లో తాను చేయనున్న 173వ ప్రాజెక్ట్‌కు టైమ్ కేటాయిస్తారట. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ని సమ్మర్‌లో లాంఛనంగా పట్టాలెక్కించాలని కమల్ ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసిన సిబి షూటింగ్‌కు సిద్ధమవుతున్నట్టుగా చెబుతున్నారు.


# విజయ్ 'జన నాయగన్' కి బిగ్ షాక్?



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ కథానాయకుడిగా నటించిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ 'జన నాయగన్'. హెచ్ వినోద్ డైరెక్ట్ చేశారు. తెలుగు సూపర్ హిట్ ఫిల్మ్ భగవంత్ కేసరి ఆధారంగా దీన్ని కొంత మార్పులు చేర్పులు చేసి విజయ్ క్రేజ్‌కి తగ్గట్టుగా రూపొందించారు. జనవరి 9న రిలీజ్ చేయాలని పాన్ ఇండియా మూవీగా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనుకున్నారు. విజయ్ క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశిస్తూ చేసిన ఆఖరి సినిమా కావడంతో దీనిపై సహజంగానే ప్రేక్షకుల్లో, అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. అయితే జనవరి 9న భారీ స్థాయిలో రిలీజ్ అవుతుందని, తమ ప్రియమైన స్టార్‌కు ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌తో గ్రాండ్‌గా ఫేయిర్‌వెల్ ఇవ్వాలని భావించిన వారికి సీబీఎఫ్‌సీ వర్గాలు షాక్ ఇవ్వడం, సినిమా రిలీజ్ వాయిదాపడటం తెలిసిందే. అప్పటి నుంచి ఈ మూవీ రిలీజ్‌పై భిన్నకథనాలు వినిపిస్తున్నా సెన్సార్ వారి నుంచి ఇంతవరకు ఎలాంటి క్లియరెన్స్ రాకపోవడంతో ఇప్పట్లో 'జన నాయగన్' థియేటర్లలోకి రావడం కష్టమనే సంకేతాలు వినిపిస్తున్నాయి. సెన్సార్ వారికి వ్యతిరేకంగా మేకర్స్ చెన్నై హైకోర్టుని సంప్రదించడంతో వివాదం తారా స్థాయికి చేరింది. అయితే తాజాగా వారు సూచించిన కట్స్‌కు టీమ్ అంగీకరించి కేసు విత్‌డ్రా చేసుకోవడంతో సినిమా రివైజింగ్ కమిటీ ముందుకు వెళ్లింది. అయితే తమిళ నాడు ఎన్నికలకు నగారా మోగడంతో సెన్సార్ క్లియరెన్స్ ఇప్పట్లో వచ్చే అవకాశం కనిపించడం లేదు. తమిళనాడు ఎన్నికలు ఏప్రిల్‌లో జరగనున్నాయి. అవి పూర్తయిన తరువాతే సెన్సార్ వారు క్లియరెన్స్ ఇచ్చేలా కనిపిస్తోంది. ఇదే ఇప్పుడు విజయ్ సినిమాకు ఇబ్బందికరంగా మారినట్టుగా తెలుస్తోంది. ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల్ని రూ.121 కోట్లకు అమెజాన్ ప్రైమ్ వీడియో సొంతం చేసుకుంది. శాటిలైట్ హక్కుల్ని రూ.64 కోట్లకు జీ తమిల్ ఛానల్ దక్కించుకుంది. అయితే ఓటీటీ స్ట్రీమింగ్ హక్కుల విషయంలోనే ఇప్పుడు అతిపెద్ద షాక్ ఈ సినిమా మేకర్స్‌కు తగలనున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. సినిమా రిలీజ్ దాదాపు మూడు నెలలుగా వాయిదా పడుతూ వస్తుండటం, ఎప్పుడు రిలీజ్ అవుతుందో క్లారిటీ లేకపోవడంతో ఓటీటీ దిగ్గజం అమెజాన్ ప్రైమ్ వీడియో మేకర్స్‌కి షాక్ ఇస్తున్నట్టుగా చెబుతున్నారు. సినిమా రిలీజ్‌కు ముందే భారీ డీల్‌ని క్లోజ్ చేసుకునే క్రమంలో అగ్రిమెంట్ చేసుకున్న అమెజాన్ ప్రైమ్ వీడియో వర్గాలు ఆ అగ్రిమెంట్‌ని క్యాన్సిల్ చేసుకోవాలనే ప్లాన్‌లో ఉన్నారని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదే జరిగితే కేవీఎన్ ప్రొడక్షన్స్ అధినేతకు భారీ స్థాయిలో నష్టాలు రావడం ఖాయమని, ఇప్పటికే డిస్ట్రిబ్యూటర్స్ నుంచి ఆయన తీవ్ర ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని, ఓటీటీ డీల్ కూడా క్యాన్సిల్ అయితే ఆయన పరిస్థితి మరీ దారుణంగా మారి తెలుగులో మెగాస్టార్‌తో చేయబోతున్న ప్రాజెక్ట్‌పై దాని ప్రభావం పడుతుందనే చర్చ జరుగుతోంది.

# అందరి చూపు ఆదిత్యధర్ డ్రీమ్ ప్రాజెక్టు పైనే.. పూర్తి వివరాలు త్వరలోనే!



బాలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ ఆదిత్య ధర్ పేరు ఇప్పుడు ఇండియా వైడ్‌గా మారుమోగిపోతోంది. రణవీర్ సింగ్‌తో తీసిన 'ధురంధర్' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తుండగానే, ఆయన తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'ది ఇమ్మోర్టల్ అశ్వథామ'ను పట్టాలెక్కించేందుకు సిద్ధమయ్యారు. సుమారు రూ.1000 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ మైథో-సైన్స్ ఫిక్షన్ సినిమాపై సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అసలు ఈ ప్రాజెక్ట్ విశేషాలేంటి? ఇందులో హీరో ఎవరు? ఆ విశేషాలు చూద్దాం..

'ధురంధర్' సక్సెస్‌తో ఆదిత్య ధర్ జోరు:

దర్శకుడు ఆదిత్య ధర్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నారు. 'ఉరి: ద సర్జికల్ స్ట్రైక్' వంటి బ్లాక్ బస్టర్‌తో కెరీర్ మొదలు పెట్టిన ఆయన, ఇటీవల 'ధురంధర్' మూవీతో తన సత్తా ఏంటో మరోసారి నిరూపించుకున్నారు. సినిమా ఎంత సక్సెస్ అయిందనేది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఇక ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే రూ. 437 కోట్లకు పైగా వసూళ్లు సాధించి, రూ. 500 కోట్ల క్లబ్‌లోకి చేరడానికి సిద్ధంగా ఉంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న రణవీర్ సింగ్‌కు ఈ సినిమా ఒక ఊపిరి పోసిందనే చెప్పాలి. ఈ భారీ విజయంతో ఆదిత్య ధర్ తన కలల ప్రాజెక్ట్ అయిన 'అశ్వథామ'పై మళ్ళీ దృష్టి సారించారు.

ఆగిపోయిన ప్రాజెక్ట్.. మళ్ళీ పట్టాలెక్కుతోందా?:

నిజానికి 'ది ఇమ్మోర్టల్ అశ్వథామ' సినిమాను ఆదిత్య ధర్ కొన్ని ఏళ్ల క్రితమే ప్రకటించారు. కానీ అప్పట్లో బడ్జెట్ పరిమితుల వల్ల, విజువల్ ఎఫెక్ట్స్ పనులు అనుకున్న స్థాయిలో రాకపోవడంతో ఈ ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టాల్సి వచ్చింది. మహాభారతంలోని అశ్వథామ పాత్రకు అమరత్వాన్ని జోడించి, దాన్ని ఆధునిక కాలానికి తగ్గట్టుగా ఒక సూపర్ హీరో యాక్షన్ డ్రామాగా మలచాలన్నది ఆయన ప్లాన్. ఇప్పుడు 'ధురంధర్' ఇచ్చిన ధైర్యంతో, మార్కెట్ రేంజ్ పెరగడంతో ఈ భారీ చిత్రాన్ని గ్రాండ్‌గా తెరకెక్కించడానికి సన్నాహాలు చేస్తున్నారు.

1000 కోట్ల బడ్జెట్.. హీరో ఎవరు?:

ఈ సినిమా బడ్జెట్ వింటే ఎవరికైనా ఫ్యూజులు ఎగిరిపోవాల్సిందే. అక్షరాలా రూ. 800 కోట్ల నుండి రూ. 1000 కోట్ల భారీ వ్యయంతో ఈ పాన్-ఇండియా మూవీ రూపుదిద్దుకోనుంది. ఇంతటి భారీ బడ్జెట్ సినిమాలో హీరోగా ఎవరు నటిస్తారనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. గతంలో విక్కీ కౌశల్ పేరు బలంగా వినిపించింది. ఆ తరువాత ఇంకొంత మంది స్టార్స్ పేర్లు వినిపించాయి ఐతే తాజా సమాచారం ప్రకారం, ఆదిత్య ధర్ తన ఫేవరెట్ హీరో అయిన విక్కీ కౌశల్‌నే మళ్ళీ లైన్లోకి తీసుకొచ్చినట్లు టాక్. వీరిద్దరి కాంబోలో వచ్చిన 'ఉరి' మ్యాజిక్ మళ్ళీ రిపీట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. భారతీయ పురాణాలను సైన్స్ ఫిక్షన్‌తో కలిపి చెప్పడం అంటే ఒక సాహసమనే చెప్పాలి. హాలీవుడ్ లెవల్ విజువల్స్‌తో, మన చరిత్రలోని ఒక గొప్ప పాత్రను వెండితెరపై ఆవిష్కరించేందుకు ఆదిత్య ధర్ చేస్తున్న ప్రయత్నం సక్సెస్ అవ్వాలని అందరూ కోరుకుంటున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే సినిమా లాంచ్ గురించి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ వస్తుందని సమాచారం. ఈ సినిమా గనుక వర్కౌట్ అయితే ఇండియన్ సినిమా రేంజ్ ప్రపంచ స్థాయికి వెళ్లడం ఖాయం.

# డైరెక్టర్లపై సెటైర్లు వేసిన పటేల్ బ్యూటీ!



బాలీవుడ్ సీనియర్ నటి అమీషా పటేల్ చిత్ర పరిశ్రమలోని ప్రస్తుత పోకడలపై చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. నేటి కాలపు దర్శకులు నటీనటులను ఎంచుకునే విధానంపై ఆమె వేసిన సెటైర్లు ఇండస్ట్రీలో చర్చకు దారి తీస్తున్నాయి. ప్రతిభ కంటే సోషల్ మీడియా ఫాలోయింగ్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారంటూ అమ్మడు చేసిన విమర్శలు నెటిజన్లను ఆలోచింపజేస్తున్నాయి. ప్రస్తుతం బాలీవుడ్‌లో కాస్టింగ్ అనేది కేవలం నటన ఆధారంగా కాకుండా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్ల సంఖ్యపై ఆధారపడి జరుగుతోందని అమీషా అసహనం వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో చాలా మంది దర్శకులు కేవలం ఇన్‌స్టాగ్రామర్లనే సినిమాల్లోకి తీసుకుంటున్నారు. ఒక నటుడికి ఎన్ని మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారన్నదే ముఖ్యం తప్ప వారికి ఎంత నటన వచ్చు అనేది ఎవరూ చూడటం లేదు అంటూ ఆమె నేటి ట్రెండ్‌పై ఘాటుగా స్పందించారు. ఇదే క్రమంలో అమీషా ధురందర్ 2 దర్శకుడు ఆదిత్య ధర్‌పై ప్రశంసల వర్షం కురిపించారు. మిగతా దర్శకులలా కాకుండా ఆదిత్య ధర్ కేవలం నటన సామర్థ్యం ఉన్న నిజమైన నటులను మాత్రమే తన సినిమా కోసం ఎంచు కున్నారని కొనియాడారు. సోషల్ మీడియా పాపులారిటీకి పడిపోకుండా పాత్రకు ఎవరు న్యాయం చేస్తారనే కోణంలోనే ఆయన నటీనటుల ఎంపిక చేశారని అందుకే ధురందర్ 2 అంతటి ఘన విజయం సాధించిందని విశ్లేషించారు. అమీషా చేసిన ఈ వ్యాఖ్యలు బాలీవుడ్‌లోని ఇన్‌ఫ్లుయెన్సర్ కల్చర్ పై నేరుగా దాడి చేసినట్లుగా ఉన్నాయి. కేవలం రీల్స్ చేస్తూ ఫేమస్ అయిన వారిని సినిమాల్లోకి తీసుకురావడం వల్ల నటనకు ప్రాధాన్యత తగ్గిపోతుందని దీనివల్ల సినిమా నాణ్యత దెబ్బతింటుందని ఆమె హెచ్చరించినట్లు ఉందంటున్నారు. ఆదిత్య ధర్ వంటి దర్శకులు పరిశ్రమకు మార్గదర్శకంగా నిలవాలని నటనను నమ్ముకున్న వారికే అవకాశాలు ఇవ్వాలని అమీషా కోరారు. మొత్తానికి పటేల్ బ్యూటీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇండస్ట్రీలోని కొత్త, పాత తరం మధ్య ఉన్న అభిప్రాయ భేదాలను స్పష్టం చేస్తున్నాయి. ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లతో బాక్సాఫీస్ వద్ద విజయాలు రావని, కేవలం నటన, కంటెంట్ మాత్రమే సినిమాను కాపాడతాయని ఆమె చాటి చెప్పారు. అమీషా మాటలతో ఏకీభవిస్తున్న చాలా మంది నెటిజన్లు, ఇకనైనా దర్శకులు సోషల్ మీడియా మోజు వీడి అసలైన ప్రతిభను గుర్తించాలని కోరుకుంటున్నారు. అయితే ఈ వ్యాఖ్యల పట్ల సోషల్ మీడియాలో భారీ ఫాలోయింగ్ ఉన్న వారంతా అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాను అవకాశం కల్పించుకోవడానికి ఓ వేదికగా తాము వినియోగించుకుంటున్నామని, యూట్యూబ్, ఇన్‌స్టా వంటి మాధ్యమాల ద్వారా తమ ప్రతిభను చాటుకుంటున్నామన్నారు. అలాంటి వారిపై అమీషా పటేల్ చేసిన వ్యాఖ్యలు ఎంత వరకూ సమంజసం అన్న ప్రశ్న కూడా ఉప్పన్నమవుతుంది.

# ఉద్యానవన రంగంలో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు

**- విభిన్న రంగాల్లో మార్పులు వచ్చినా ఉద్యాన రంగానికి తిరుగులేదు - చదువుతో పాటు కళలకు ప్రాధాన్యతనివ్వాలి - జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి ఉద్ఘాటన**






**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** ఉద్యానవన రంగంలో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. విభిన్న రంగాల్లో మార్పులు వచ్చినా ఉద్యాన రంగానికి తిరుగులేదని ఉద్ఘాటించారు. మంగళవారం డాక్టర్ వై.ఎస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పార్వతీపురంలోని ఉద్యాన కళాశాలలో 12వ అంతర్ కళాశాల సాంస్కృతిక మరియు సాహిత్య సమ్మేళనం (2025-26) ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్లు మరియు సాఫ్ట్‌వేర్ రంగాల్లో ఎన్ని విప్లవాత్మక మార్పులు వచ్చినప్పటికీ, ఉద్యాన రంగానికి ఉన్న ప్రాముఖ్యత మరియు ఆవశ్యకత ఎప్పటికీ తగ్గదని అన్నారు. భవిష్యత్తులో వైద్య రంగంలో కూడా రోగ నిర్ధారణ నుండి శస్త్ర చికిత్సల వరకు కంప్యూటర్లే చేసే రోజులు వస్తాయని, కానీ మొక్కల పెంపకం, ఉద్యాన రంగం వంటి ప్రాకృతిక అంశాల్లో మానవ ప్రమేయం,విద్యార్థుల నైపుణ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ రంగంలో అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో కూడా తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు. ఏ పని చేసినా అత్యుత్తమంగా చేయాలన్న లక్ష్యంతో ముందుకెళ్లాలని, ఇక్కడ ప్రదర్శించే ప్రతిభ జాతీయ స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. ఉద్యానవన విద్య అభ్యసించే విద్యార్థులు ప్రకృతికి అత్యంత సమీపంలో ఉండటం ఒక అదృష్టమని, ఈ రంగం మానసిక ప్రశాంతతను ఇస్తుందని చెప్పారు. ప్రస్తుత కాలంలో కోట్లు సంపాదించిన వారు కూడా తిరిగి ప్రకృతి ఒడిలోకి (ఫార్మ్ హౌస్‌లు, తోటల పెంపకం) వస్తున్నారని, అందుకే హార్టికల్చర్ చదివే విద్యార్థులే రేపటి భవిష్యత్తు అని కొనియాడారు.

**ముస్తాబు కార్యక్రమంలో ఉద్యాన కళాశాల భాగస్వామ్యం**

జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ముస్తాబు' కార్యక్రమం ద్వారా అనేక గ్రామాలను ఇప్పటికే సుందరీకరించామని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులను కూడా ఉద్యాన మొక్కలు, పూలతో ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఉద్యాన విశ్వవిద్యాలయ క్యాంపస్‌లను కూడా అదే స్థాయిలో పచ్చదనంతో, రంగురంగుల పూల మొక్కలతో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, తమలోని సృజనాత్మకతను వెలికి తీసేందుకు కళలు, క్రీడలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. విశ్వవిద్యాలయ స్థాయిలో చదువుకునే రోజుల్లో ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల జీవితంలో తీపి జ్ఞాపకాలుగా నిలిచిపోతాయని అన్నారు. విద్యార్థులపై చదువుల ఒత్తిడి తగ్గించేందుకు, వారిలో ఉత్సాహాన్ని నింపేందుకు కళలు ఒక గొప్ప సాధనమని పేర్కొన్నారు. మన్యం జిల్లాలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా "మన్యం డ్యాన్స్" మరియు "ఆనందలహరి" వంటి కార్యక్రమాలను రూపొందించామని, దీని ద్వారా విద్యార్థులు ప్రతి వారం తమ నైపుణ్యాలను ప్రదర్శించే అవకాశం కలుగుతుందని తెలిపారు. కళలు మన జీవనశైలిలో భాగం కావాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వివిధ ఉద్యాన కళాశాలల నుండి ఎంపికై, ఇక్కడ తమ ప్రతిభను చాటిన విద్యార్థులందరినీ ఆయన అభినందించారు. అంతకుముందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన విద్యార్థులు తమ కళా ప్రదర్శనలతో అలరించారు. విజేతలకు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ప్రదర్శనలు ఇవ్వాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, విశ్వవిద్యాలయ డీన్, ప్రజా ప్రతినిధులు, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ క్యాలెండర్ పచ్చి దగా

**- నియోజకవర్గ యువజన విభాగ కన్వీనర్ కే.పైడిపు నాయుడు**



**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కూటమి ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ అంతా పచ్చి దగా అని, మోసపూరితమైనదని వైకాపా నియోజకవర్గ యువజన విభాగం కన్వీనర్ కే. పైడిపు నాయుడు, ఉపాధ్యక్షులు మంత్రి క్రాంతి కుమార్ విమర్శించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, ఎన్నికల ముందు ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పి రెండేళ్ల తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ యువతను నిరాశపరిచారన్నారు. లక్షల్లో ఖాళీలు ఉండగా ఉమ్మతడిగా ఖాళీలు చూపించి చేతులు దులుపుకున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే జాబ్ క్యాలెండర్ను రీ షెడ్యూల్ చేయాలన్నారు. జగన్మోహన్ రెడ్డి హయాంలో 1,30,000 పోస్టులు ఒకేసారి భర్తీ చేయగా, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో 16 వేల డీఎస్సీ పోస్టులు మాత్రమే చేసిందన్నారు. ప్రభుత్వము జాబ్ క్యాలెండరు రీ షెడ్యూల్ చేయకపోతే యువత తరపున పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం, దత్తిరాజేరు మండలాల యువజన కన్వీనర్లు కర్రీ లక్ష్మణ, దత్తి చిరంజీవి, గజపతినగరం ఉప సర్పంచ్ కర్రి రాము నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# నాగూర్‌కు అన్యాయం జరిగితే ఊరుకోం

**- నూర్ భాషా దూదేకుల సంఘం హెచ్చరిక**



**కావలి, (రాజధాని వార్తలు):** దగదర్తి మండలం ఉలవపాళ్ల గ్రామానికి చెందిన షేక్ నాగూర్ బాబు సమస్యకు సంబంధించి రాష్ట్ర నూర్ భాషా దూదేకుల సంఘం అధ్యక్షుడు షేక్ సయ్యద్ బాజీ మాట్లాడుతూ, నాగూర్ బాబు సుమారు 30 సంవత్సరాల క్రితం సర్వే నంబర్ 61లో మెట్ట భూమిని కొనుగోలు చేసి, దానిని చదును చేసి జామాయిల్ సాగు చేస్తూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అదే స్థలానికి ఆనుకుని హైవే పక్కన చిన్న హోటల్ ఏర్పాటు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నారని చెప్పారు. అయితే సుమారు పది సంవత్సరాల క్రితం కావలికి చెందిన గోగుల కొండయ్య అనే వ్యక్తికి ఆ హోటల్‌ను లీజుకు ఇచ్చినట్లు తెలిపారు. ప్రస్తుతం ఆ వ్యక్తి హోటల్‌తో పాటు స్థలం కూడా తనదేనని నాగూర్ బాబును బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. స్థలం ఖాళీ చేయకపోతే ప్రాణహాని కలిగిస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. స్థలానికి సంబంధించిన అన్ని పత్రాలు నాగూర్ వద్దే ఉన్నాయని, ఆయనకు న్యాయం జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా తమ సంఘం ఆధ్వర్యంలో అదే స్థలంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కావలి ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో ఎలీషా బాబుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పలు మైనారిటీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ముస్తాబుతో ఆరోగ్యవంతమైన జీవితం

**- సుందరంగా ముస్తాబైన వప్పంగి గ్రామం - ముస్తాబు పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి**





**గుమ్మలక్ష్మీపురం, (రాజధాని వార్తలు):** వప్పంగి గ్రామాన్ని అత్యంత సుందరంగా, పండుగ వాతావరణం ఉట్టిపడేలా ముస్తాబు చేశారని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంగా ఉండటానికే వ్యక్తిగత, కుటుంబ, గ్రామ ముస్తాబు కార్యక్రమమని తెలిపారు. గ్రామంలో ముస్తాబు అయిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను చూసి ఆయన ప్రశంసలు కురిపించారు. మంగళవారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని వప్పంగి గ్రామాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాన్ని మరియు పాఠశాలను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దిన అధికారులను, స్థానిక ప్రజలను కలెక్టర్ అభినందించారు. పరిశుభ్రమైన వాతావరణం, ముస్తాబైన వీధులు ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పాఠశాల సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా ముచ్చటించారు. వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించేందుకు పలు ప్రశ్నలు అడగగా, విద్యార్థులు చురుగ్గా సమాధానాలు చెప్పారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు మెరుగ్గా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు 'మన్యం డాన్స్', 'ఆనందలహరి' వంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు. కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గి, ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు.

ఈ క్రమంలో విద్యార్థులతో కలిసి పాటలు పాడించి, వారితో డాన్స్ చేయించి కొత్త ఉత్సాహాన్ని నింపారు. అంతకు ముందు గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి, జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, విద్యా శాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు బి.విజయ భాస్కర్, జిల్లా విద్యా శాఖాధికారి పి. బ్రహ్మాజీ రావు, ఐసీడీఎస్, డ్వామా పీడీలు టి.కనకదుర్గ, కె.రామచంద్రరావు, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి ఎస్. మన్మధరావు, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల స్థాపనకు అవసరమగు అనుమతులు గడువు లోపలే ఇవ్వాలి

**- సింగిల్ డెస్క్ పాలసీ క్రింద 1331 దరఖాస్తులకు ఆమోదం : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి**





**విజయనగరం, (రాజధాని వార్తలు):** పరిశ్రమల స్థాపనకు అవసరమగు అనుమతులను నిర్ణీత గడువు లోపలే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. పరిశ్రమలకు అవసరమగు భూముల్ని ఇవ్వడానికి ఏ.పి.ఐ.ఐ.సి, రెవిన్యూ అధికారులు సానుకూలంగా ఉండాలని తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా గత సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా వివిధ పరిశ్రమల ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడి వారికి ఎటువంటి సహకారం జిల్లా యంత్రాంగం నుండి అవసరమో తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయడానికి ఎటువంటి సమస్యలు ఉన్నాయని అడిగారు. అనుమతులన్నీ గడువు లోపాలే ఇస్తామని, భూ సమస్యలను కూడా పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. సింగల్ విండో విధానం ద్వారా అనుమతుల కోసం జనవరి 21 నుండి మార్చి 17 వ తేదీ వరకు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 1359 దరఖాస్తులు అందగా 1331 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా పి.ఎం.ఈ.జి.పి క్రింద 2025-26 సంవత్సరానికి 499 దరఖాస్తులు అందాయని తెలిపారు. బ్యాంకులకు 387 దరఖాస్తులను పంపడం జరిగిందని, మొత్తం 270 దరఖాస్తులు గ్రౌన్డింగ్ పూర్తయ్యాయి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎం.వి.కరుణాకరన్, ఏ పి ఐ ఐ సి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన ర్యాలీ





**రేణిగుంట, (రాజధాని వార్తలు):** రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చక్రపాణి ఆధ్వర్యంలో రేణిగుంటలోని ఒడ్డిమిట్టలో ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా క్షయ వ్యాధి నివారణపై నినాదాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తూ వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి సంవత్సరం మార్చి 24న తేదీన ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం జరుపుకుంటామని, వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంచడం, వ్యాధిని నిర్మూలించడం మరియు సరైన చికిత్స గురించి ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం దీని ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. వ్యాధిని సరైన సమయంలో గుర్తిస్తే, వ్యాధికి ఉచితంగా, పూర్తిగా నయం చేయగల చికిత్స అందుబాటులో ఉందని, లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని తెలిపారు. క్షయ వ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటు వ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతుంది, కానీ శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు. టీబి వ్యాధి గాలి ద్వారా, తుమ్మినప్పుడు లేదా దగ్గినప్పుడు వ్యాపిస్తుందని, కానీ దీనికి భయపడాల్సిన అవసరం లేదని, టీబి సోకిన వ్యక్తి ఇతరులకు వ్యాప్తి చెందకుండా మాస్క్ ధరించాలని తెలిపారు. మన దేశంలో, "నిక్షయ్ పోషణ్ యోజన" వంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు (టెస్టులు) మరియు మందులను అందజేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చక్రపాణి, డిపిఎమ్ఓ మునిసుబ్బరామిరెడ్డి, సూపర్వైజర్లు కామరాజు, శివ శంకర్, బాబు, నాగరాజు, టిబి సూపర్వైజర్ సుమశ్రీ, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.


# హోం మంత్రి వంగలపూడి అనితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ది సౌత్ 9 మీడియా ఫౌండర్ మనపాటి చక్రవర్తి



**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఏపీ రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు ది సౌత్ 9 మీడియా ఫౌండర్ మనపాటి చక్రవర్తి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లా డుతూ హోం మంత్రిగా ప్రజలకు మరింత సేవలు అందిస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించడంలో సఫలీకృతం అవుతున్న మంత్రి మరెన్నో ప్రజలకు సేవలు అందించి ఉపయోగపడాలని అభిప్రాయం వ్యక్తం చేసారు.

# గాదెలదిన్నెలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిచే రామాలయ విగ్రహ ప్రతిష్ట









**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు మండలం గాదెల దిన్నె గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతా రామ లక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహ ఆవిష్కరణ మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగాయి. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు మరియు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఆమె స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఆమె పాల్గొన్నారు. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానసిక ప్రశాంతత కేవలం ఆధ్యాత్మిక చింతన ద్వారానే సాధ్యమవుతుందని ఆలయాలు హైందవ సంస్కృతికి నిదర్శనాలు అన్నారు. భవిష్యత్ తరాలకు మన సాంప్రదాయాలను అందించడంలో ఆలయాల పాత్ర కీలకమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం మరియు కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, భక్తులు, స్థానిక పూజారులు, తదితరులు ఉన్నారు.

# ఉన్నతి ప్రాజెక్ట్ కింద ఏపీకి కేటాయించిన నిధులెన్ని?

## - లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గళం



**నెల్లూరు /ఢిల్లీ, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, వెనుకబడిన, అభివృద్ధి చెందని ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించే ప్రక్రియలో భాగంగా చేపట్టిన ఉన్నతి ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌కు ఎన్ని నిధులు కేటాయించారో తెలియజేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోరారు. ఈ ప్రాజెక్ట్ కింద నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందించడానికి ప్రభుత్వం చేపట్టిన చర్యలు, ఆంధ్రప్రదేశ్‌లో షెడ్యూల్డ్ కులాలు, ఓబీసీలు, మైనారిటీలు మరియు ఇతర అణగారిన వర్గాలతో సహా ఇతర వర్గాల యువతకు ఇందులో కల్పిస్తున్న ప్రాధాన్యత, ఉన్నతి ప్రాజెక్ట్ ప్రయోజనాలపై అవగాహన కల్పించే చర్యలు వంటి అంశాలపై వివరాలు కోరారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద సమాధానం ఇచ్చారు. "ఉన్నతి" ప్రాజెక్ట్ అనేది కేంద్ర ప్రభుత్వం డిసెంబర్ 2019లో ప్రారంభించిన ఒక కేంద్ర పథక మని, స్వయం ఉపాధి లేదా వేతన ఉపాధి కోసం ఒక నైపుణ్యాన్ని అందించడం ద్వారా మహాత్మా గాంధీ ఎన్ఆర్ఈజీఏ కార్మికుల జీవనోపాధిని మెరుగుపరచడం దీని లక్ష్యమన్నారు. ఈ కార్యక్ర మం కింద, 2018-19 ఆర్థిక సంవత్సరం నుండి ఉపాధి హామీ పథకం కింద 100 రోజుల పనిని పూర్తి చేసిన ప్రతి కుటుంబం నుండి ఒక వయోజన సభ్యుడు (18-45 సంవత్సరాల వయస్సు) శిక్షణకు అర్హులనీ, అటువంటి కుటుంబాల నుండి శిక్షణ కోసం వ్యక్తులను ఎంపిక చేసే ప్రక్రియలో ఎస్సీ, ఎస్టీ, సంచార జాతులు, నోటిఫై చేయని తెగలు, పేదరిక రేఖకు దిగువన ఉన్న ఇతర కుటుంబాలు, మహిళా గృహయజమానులు, శారీరకంగా వికలాంగులైన గృహ పెద్దలు, భూ సంస్కరణల లబ్ధిదారులు, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన- గ్రామీణ్ కింద లబ్ధిదారులు, అటవీ హక్కుల గుర్తింపు చట్టం, 2006 కింద లబ్ధిదారులకు వరుసగా ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంపిక అయిన కుటుంబానికి సామాజిక ఆర్థిక కుల గణన వెనుకబాటు ప్రమాణాల ఆధారంగా ప్రాధాన్యత ఇవ్వాల్సి ఉంటుందన్నారు. 2020-2021 ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్ట్ ఉన్నతి కింద భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 7.64 కోట్లు విడుదల చేసిందన్నారు. గత ఐదేళ్లలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన కింద 1108.24 కోట్లు (కేంద్ర ప్రభుత్వ వాటా 60%-664.94 కోట్లు మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటా 40%-443.30 కోట్లు) కేటాయించబడ్డాయని చెప్పారు. ఉన్నతి ప్రాజెక్ట్ గ్రామీణ నైపుణ్యాల విభాగం, దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన మరియు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థల సమన్వయంతో అమలు చేస్తున్న నేపథ్యంలో రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలు ఈ కార్యక్రమాల అవగాహన, బ్రాండింగ్ వ్యూహాలను అనుసరిస్తాయన్నారు. అర్హులను గుర్తించే బాధ్యత ప్రోగ్రామ్ అధికారులపై ఉంటుందని వివరించారు.

# ప్రధాన కార్యదర్శి కాంతిలాల్‌తో పోలంరెడ్డి దినేష్ రెడ్డి భేటీ





**విజయవాడ, (రాజధాని వార్తలు):** విజయవాడలోని ఏ పి ఈ ఎం సి ఎల్ కార్యాలయంలో ఈ ఎఫ్ ఎస్ & టీ డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ & ప్రభుత్వ ముఖ్య ప్రధాన కార్యదర్శి క్రాంతిలాల్ దండే ఐఏఎస్‌తో, అలాగే పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ శర్వానంద్ ఐ ఎఫ్ ఎస్‌తో రాష్ట్ర ఏ పి ఈ ఎం సి ఎల్ ఛైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ ప్రస్తుత కార్యక్రమాలు మరియు భవిష్యత్ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా టెక్నాలజీ పరంగా తీసుకోవలసిన చర్యలు, పరిశ్రమల వల్ల కలిగే కాలుష్యాన్ని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి చర్చించారు.

రేపు జరగనున్న బోర్డు సమావేశానికి సంబంధించిన అంశాలపై కూడా సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాఖపరమైన అధికారులు ఉన్నారు.

# తమిళ జాలర్ల అక్రమ చొరబాటు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

**- సముద్రంలో గస్తీ కోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు దిశగా చర్యలు - తమిళ జాలర్లు ఆంధ్ర తీరానికి రాకుండా పటిష్ట చర్యలు - తీర ప్రాంత మత్స్యకారులకు ప్రభుత్వం అండగా వుంటుంది : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**







**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్ర ప్రాంత సముద్ర జలాలలో చొరబడి చేపల వేట సాగించే తమిళ జాలర్ల అక్రమాలకు శాశ్వతంగా చెక్ పెట్టాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికోరారు. మంగళవారం కలెక్టర్ తిక్కన ప్రాంగణంలో మంత్రులు, జిల్లా శాసనసభ్యులు మరియు పోలీసు, ఫిషరీస్ శాఖల ఉన్నతాధికారు లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపాల్గొన్నారు తీర ప్రాంత మత్స్యకార సమస్యలపై స్పందించారు. జువ్వలదిన్నె సంఘటన జరిగాక నెలకొన్న అపోహలు తొలగించి ప్రభుత్వం అండగా వుందన్న సందేశాన్ని చేరవేయడం ద్వారా మత్స్యకారులలో ఆత్మస్థైర్యాన్ని నింపాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి కోరారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉండే మత్స్యకారులకు ప్రభుత్వం తోడుగా వుంటుందని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 15 నుండి 2 నెలల పాటు వేట నిషేధం అమల్లోకి నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదించి ఇరు రాష్టాల మత్స్యకారుల పెద్దలను సమన్వయం చేసుకొని అక్రమ చేపల వేట సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మంత్రులు ఎన్ఎం డి ఫరూఖ్, ఆనం రామనారాయణరెడ్డి, కొల్లు రవీంద్ర, రాష్ట్ర ఫిషరీస్ కమీషనర్ రామ్ నాయక్, మారిటైమ్ ఛైర్మెన్ దామంచర్ల సత్య, కాకినాడ ఎమ్మెల్యే కొండబాబు, మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ, గుంటూరు రేంజ్ ఐజి సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ అజితా వేజెండ్ల, శాసనమండలి సభ్యులు రాంగోపాల్ రెడ్డి, బీద రవిచంద్ర, బల్లి కళ్యాణ చక్రవర్తి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి, పాశం సునీల్ కుమార్, నెలవల విజయశ్రీ మత్స్యకార సమస్యలపై సుదీర్ఘంగా సమీక్షించారు.

# వావిల్ల గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేసిన ఏటూరు శ్రీహరి రెడ్డి దంపతులు

**- టీడీపి వీరాభిమానిగా ఏటూరు దంపతులు - టీడీపి సభ్యత్వంలో వావిల్ల ప్రధమ స్ధానం - చెత్త సేకరణలో వావిల్ల జిల్లాలో ఫస్ట్**



**విడవలూరు, (రాజధాని వార్తలు):** విడవలూరు మండలంలోని వావిళ్ళ గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేసి ప్రజా మన్నలను పొందిన మాజీ ఎంపీటీసీ ఏటూరు శ్రీహరి రెడ్డి, సర్పంచ్ రాజేశ్వరిల దంపతులకే సాధ్యం అయిందని చెప్పవచ్చు. నాటి నుండి నేటి వరకు ఏటూరు హరిరెడ్డి కుటుంబ సభ్యులు తెలుగుదేశం పార్టీలో వీరాభిమానిగా ఉంటూ తన దైనశైలిలో వావిల్ల గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేసిన ఘనత ఏటూరుకే దక్కింది. 2014లో ఎంపీటీసీగా పని చేసిన ఏటూరు హరిరెడ్డి ఆనాడు టీడీపి ప్రభుత్వంలో ఆయన అనేక మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించి గ్రామాభివృద్ధికి తోడ్పాడ్డారు. మండలంలో కల్లా టీడీపి సభ్యత్వం నమోదు చెయ్యడములో కీలక పాత్ర పోషించి టీడీపి సభ్యులు నమోదును అధిక శాతం చేయించారు. పసుపు జెండానే తన అజెండాగా భావిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేసిన ఏటూరుకు ప్రజల్లో గుర్తింపు వచ్చిందని చెప్పవచ్చు. ఏటూరు సతీమణి రాజే శ్వరి వావిల్ల గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అండతో 48 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డును నూతనంగా నిర్మాణం చేసుకొని ఎమ్మెల్యేచే ప్రారంభం చెయ్యడం కూడా జరిగింది. ప్రశాంతి రెడ్డి చొరవతో ఏటూరుకు విడవలూరు మండలానికి టీడీపి అధ్యక్షులుగా నియమించారు. గ్రామాభివృద్ధి కొరకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి హరిరెడ్డి తీసికెళ్ళడంతో ఆమె కృషితో వావిల్ల, విడవలూరు, గ్రామాలలో అనుసంధానం రోడ్లు నిర్మాణం కొరకు 1 కోటి 30 లక్షలు రూపాయలతో శ్రీకారం చుట్టనున్నారు. అదేవిదంగా వావిల్లలో 15 ఏళ్ల నుండి రోడ్డు లేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో ఏటూరు కృషితో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 47 లక్షలు రూపాయలతో సీసీ రోడ్డును ఏర్పాటు చేయించి ప్రారంభం చేసుకోవడంతో వావిళ్లకు మహర్ధశ వచ్చిందని చెప్పవచ్చు. ఏది ఏమైనా తెలుగుదేశం ప్రభుత్వంలోనే సాధ్యం అయిందని ప్రజలు చర్చించుకొంటున్నారు. చిత్తశుద్ధితో త్రికరణతో ఏటూరు దంపతులు వావిళ్ళ గ్రామాభివృద్ధి కృషి మరువలేనిది. పంచాయతీలో ఉన్న చెత్త సేకరణ చేసి పరిశుభ్రంగా ఉంచడములో కూడా జిల్లా స్ధాయిలో నూటికి నూరు శాతం సాధించిన ప్రగతి కూడా వావిల్ల గ్రామ పంచాయతీకే దక్కింది. ఇదంతా మాజీ ఎంపీటీసీ టీడీపి సీనియర్ నేత ఏటూరు శ్రీహరి రెడ్డి, ఆయన సతీమణి వావిల్ల సర్పంచ్ ఏటూరు రాజేశ్వరిల కృషి ఫలితం అని చెప్పవచ్చు. వావిల్లకు ఇప్పుడు మహర్ధశ కలిగింది.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యంఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మండడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబంధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞాననందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అంగరంగ వైభవంగా శ్రీ వాడపల్లి వేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు

## - స్వామివారి దివ్య కళ్యాణోత్సవ కరపత్రాల ఆవిష్కరణ, సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారు సత్యానందరావు





**ఆత్రేయపురం, (రాజధాని వార్తలు):** కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక దివ్య కళ్యాణోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవ ఆహ్వాన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ఉత్సవ కమిటీ సమీక్షా సమావేశంలో ఆయన ఆలయ పాలకమండలి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు పాలకమండలి సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ స్వామి వారి కల్యాణోత్సవములు ఈనెల 28వ తేదీ తేదీన సాయంత్రం 5 గంటలకు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని తెలిపారు. ఏప్రిల్ మూడో తేదీ వరకు ఏడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయని వెల్లడించారు. భక్తుల సౌకర్యాలే ప్రథమ కర్తవ్యంగా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. భక్తుల తాకిడిని దృష్టిలో పెట్టుకొని భారీ స్థాయిలో కళ్యాణోత్సవాలు నిర్వహిస్తామని తెలి పారు. భక్తులకు ఎక్కడ ఎటువంటి లోటుపాట్లు లేకుండా, ఇబ్బం దులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అన్ని శాఖల అధికారు లను అప్రమత్తం చేసామన్నారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, హెల్త్, ఫైర్, హెడ్ వర్క్స్ తదితర శాఖల అధికారులు ఈ క్రతువులో నిమగ్నులవుతారని ఆయన తెలిపారు. ఇప్పటికే ఏడు వారాల వెంకన్న, ఏడు శనివారాలు, ఏడు ప్రదక్షిణలు, ఏడేడు జన్మల పుణ్యఫలంగా స్వామివారి ఘనకీర్తి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తుందన్నారు. ఈ వైభవాన్ని ఇంకా ఇనుమడింప చేయడం కోసం అందరం బాధ్యతగా వ్యవహరిస్తున్నామని ఆయన తెలి పారు. మన స్వామి వారు, మన వాడపల్లి,మన స్వామివారి కల్యా ణోత్సవం అనే భావనతో అందరూ కలిసి ఈ కళ్యాణోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# కాకాణితో ప్రసన్న భేటీ

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ జిల్లా పార్టీ కార్యాలయంలో కలసి పార్టీకి సంబం ధించిన పలు విషయాలపై చర్చించడం జరిగింది. ప్రసన్న కుమార్ రెడ్డితో పాటు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి నియోజక వర్గ పరిశీలకులు వీరి చలపతిరావు మరియు వైసీపీ సీనియర్ నాయకులు కలువ బాలశంకర్ రెడ్డిలు ఉన్నారు.

# గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం - పాల్గొన్న ఎంపిడిఓ




**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** ఎ.పి.ఎస్ఆర్ పిఆర్ మరియు ముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆదేశాల మేరకు పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2026-27పై శిక్షణా కార్యక్రమం డిప్యూటి ఎంపిడిఓ జి.శేఖరరెడ్డి, ఏఓ సత్యనారాయణమూర్తిల అధ్వర్యంలో మంగళవా రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఒ కె.వి.సూర్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రతీ నెల మూడవ శనివారం గ్రామ పంచా యతీలలో నిర్వహించవలసిన పారిశుధ్య కార్యక్రమం, రోజువారి నిర్వహించే పారిశుధ్యంపై సమీక్ష నిర్వహించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని త్రాగునీరు సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని, గ్రామా లలో ముఖ్య కూడళ్ళల్లో చలివేంద్రంలు ఏర్పాటు చేయాలని, ఇంటి పన్నుల వసూళ్ళపై సమీక్ష నిర్వహించడం జరిగింది. రానున్న 100 రోజుల క్యాంపెయిన్ (టిబి ముక్త భారత్ బి ముక్త పంచాయత్) టివి దీనోత్సవం పురస్కరించుకుని గ్రామాలలో గ్రామ సభలు నిర్వహణ, సర్పంచ్ మరియు ప్రజాప్రతినిధులు పాల్గొనే విధంగా కార్యక్రమాలు, వైద్య సిబ్బంది నిర్వహించిన కార్యక్రమాలు, జిపిడిపి నిర్వహణ, గ్రామ ప్రజలు మరియు పిఆర్ బి మెంబర్లు. నిక్షయ సపథ్ ప్రతిజ్ఞ చేపట్టడం వంటివాటిపై శిక్షణ, సమీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు, ఎంపిటిసి సభ్యులు, వెలుగు యానిమేటర్లు, ఎన్జి మెంబర్లు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# నవదుర్గ ఆలయంలో "దేవి నారాయనీయం"



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట పట్టణ పరిధిలోని బడేలమ్మ చెరువు వద్ద గల శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి, నవతల కార్యాలయంలో మంగళవారం దేవి నారాయణియం పారా యణం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఆలయ కార్య నిర్వ హణ అధికారిణి దేవి పుత్రిక కనక విజయలక్ష్మి ఆధ్వర్యంలో వసంత నవరాత్రులు ఆరవ రోజు పూజల్లో భాగంగా కాకినాడ నుంచి విచ్చేసిన శ్రీమన్నారాయణ పరివారి మహిళ భక్త బృందంచే ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు దేవీ నారాయనియం పారాయణం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పారాయణాన్ని నేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారిణి కనక విజయ లక్ష్మి మాట్లాడుతూ వసంత నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆల యంలో తొమ్మిది రోజులపాటు కనకదుర్గమ్మ వారికి, నవదుర్గలకు పంచామృత అభిషేకాలు, విశేష పూజలతోపాటు ప్రతిరోజు నవదుర్గల శాంతి హోమం, చండీ హోమాలు నిర్వ హిస్తున్నట్లు చెప్పారు. లోక కళ్యాణార్థం, దేశాలయి మధ్య, ప్రపంచంలో శాంతి నెలకొల్పడం కోసం వసంత నవరాత్రి పూజలో భాగంగా స్వామి కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. వసంత నవరాత్రి పూజలు ముగింపులో భాగంగా ఈనెల 28వ తేదీన నవదుర్గలకు శాంతి హోమం నిర్వహించి ఆలయం వద్ద భారీ అన్నదాన కార్యక్ర మం చేపడుతున్నట్టు ఆలయ అధికారిణి కనక విజయలక్ష్మి చెప్పారు. ఈ పూజలో ఆలయ కమిటీ నాయకులు, ఆలయ అర్చకులు, అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan